తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# మలివిడత గోవిందుని బ్రహ్మోత్సవాలకు... నేడు అంకురార్పణ



తిరుమల,అక్టోబర్ 13ప్రభాతవార్తప్రతినిధి: ఏడుకొండల వేంకటేశ్వరునికి మలివిడత నవరాత్రి బ్రహ్మోత్సవాలకు శనివారం రాత్రి అంకురార్పణతో శ్రీకారం చుడుతున్నారు. తొమ్మిదిరోజులుపాటు అంగరంగవైభవంగా జరిగే ఈ ఉత్సవాల్లో ప్రతిరోజూ ఉదయం,రాత్రి వాహనసేవలు ఉంటాయి. ఉదయం 8గంటలకు,రాత్రి 7గంటలకు వాహనసేవలు మొదలవుతాయి. బ్రహ్మోత్స వాల్లో అత్యంత ప్రధానమైన గరుడసేవ 19వతేదీ గురువారం జరగనుంది. బ్రహ్మోత్సవాల్లో నేటి సాయంత్రం శ్రీవారి సేనాధిపతి శ్రీవిశ్వక్సేనులు ఆలయానికి నైరుతిమూలలో వున్న వసంతమండపానికి ఛత్రఛామర మంగళ వాయిద్యాలతో వెళతారు. అక్కడ పుణ్యాహవచనం, భూమిపూజ తదితరాలు నిర్వహించి పుట్టమనున్న సేకరించి మృత్సంగ్రహణం చేస్తారు. ప్రదక్షిణగా ఆలయంలోనికి చేరుకుంటారు. నవధాన్యాలతో అంకురార్పణం జరుగుతుంది. రేపటి నుంచి వాహనసేవలు యధాతధంగా మొదలవుతాయి. తొలివాహనంగా ఆదివారం రాత్రి పెద్దశేషవాహనం, రెండవరోజు సోమవారం ఉదయం చిన్న శేషవాహనం,రాత్రికి హంసవాహనం, మూడవరోజు మంగళవారం ఉదయం సింహవాహనం,రాత్రికి ముత్యపుపందిరివాహనం ,నాల్గవరోజు బుధవారం ఉదయం కల్పవృక్ష వాహనం, రాత్రికి సర్వభూపాల వాహనం, ఐదవరోజు గురువారం ఉదయం మోహినీఅవతారం,రాత్రికి ఎంతో విశిష్టత వున్న స్వామివారి గరుడ వాహనం, ఆరవరోజు శుక్రవారం ఉదయం హను మంత వాహనం, సాయంత్రం పుష్పపల్లకి, రాత్రి గజవాహనం, ఏడవరోజు శనివారం ఉదయం సూర్యప్రభవాహనం,రాత్రి చంద్రప్రభవాహనం, ఎనిమిదవ రోజు ఉదయం రథరంగరథోత్సవం,రాత్రి అశ్వవాహనం ,చివరగా తొమ్మిదవ రోజు సోమవారం ఉదయం పరమపవిత్రమైన చక్రస్నాన మహోత్సవంతో ముగుస్తాయి. తొమ్మిదిరోజులు ఉదయం,రాత్రి జరిగే వాహనసేవల్లో స్వామివారు భక్తులను కటాక్షించి మీ రక్షణకు నేనున్నానంటూ అభయమిస్తారు.

### మత్తు పదార్థాల నివారణ పై...
# అవగాహన కల్పించాలి

**-జిల్లా కలెక్టర్ వెంకటరమణా రెడ్డి, జిల్లా ఎస్పి పరమేశ్వర రెడ్డి**

తిరుపతి కార్పొరేషన్, అక్టోబర్ 13 ప్రభాతవార్త : మత్తు పదార్థాల నివారణ దిశగా అన్ని కళాశాలలో, విశ్వవిద్యాలయాలులోని యువతకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మత్తు, మాదక ద్రవ్యాల దుర్వినియోగం అనే అంశంపై జిల్లా ఎస్పి పరమేశ్వర రెడ్డితో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నివారణ దిశగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మాదక ద్రవ్యాలను రవాణా చేసే వ్యాపారస్తులు, వినియోగ దారులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. డ్రగ్ డి అడిక్షన్, పునరావాస కేంద్రాల్లోని బాధితులకు మత్తు పదార్థాలను తీసుకోవడం వల్ల కలిగే నష్టాలను తెలియచేసి మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా అవగాహన కల్పించాల న్నారు. జిల్లా ఎస్పి మాట్లాడుతూ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ప్రతి రోజూ జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిర్వహించి జిల్లాలోకి డ్రగ్స్ రానికుండ చర్యలు చేపట్టాలన్నారు. అందుకోసం పటిష్ట ప్రణాళికను రూపొందించుకోవాలని తెలిపారు. మత్తు కలిగించే పదార్థాలను విక్రయించే షాపుల పై నిఘా పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఆర్‌డిఓ కిరణ్ కుమార్, ఇంటెలిజన్స్ బ్యూరో అధికారిని శిరీష, డ్రగ్ ఇన్స్పెక్టర్ సుభాషిణి, అడిషనల్ ఎస్‌పి లా అండ్ ఆర్డర్ కులశేఖర్, జిల్లా అటవీ శాఖాధికారి సతీష్, ఇంటెలిజెన్స్ బ్యూరో డీఎస్పీ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం

**- ప్రభుత్వానికి ఉద్యోగులు కళ్ళు**
**- డిప్యూటీ సిఎం నారాయణస్వామి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలు**

చిత్తూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త: ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమమే బాధ్యతగా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం విధులు నిర్వహిస్తోందని డిప్యూటీ సిఎం నారాయణ స్వామి, రాష్ట్ర అటవీ, భూగర్భ గనులు, విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలు పేర్కొన్నారు. చిత్తూరులోని పాత ఆర్డీఓ కార్యాలయ ఆవరణలో శుక్రవారం 2.25 కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన నూతన ఆర్డీఓ కార్యాలయ ప్రారంభోత్సవం, విఆర్ఓ, రెవెన్యూ అసోసియేషన్ భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో డిప్యూటీ సిఎం నారాయణస్వామి, మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డిలు పాల్గొన్నారు. డిప్యూటీ సిఎం నారాయణస్వామి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేస్తోందన్నారు. ఉద్యోగులు ప్రశాంత వాతావరణంలో విధులు నిర్వహించడానికి అవసరమైన అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. ఉద్యోగులు ప్రభుత్వా నికి కళ్ళు లాంటి వారని, ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమంలోనే ఉద్యోగుల పాత్ర వుంటుందన్నారు. అలాంటి ఉద్యోగుల కోసం ప్రభుత్వం కొత్త రెవెన్యూ డివిజనల్ కార్యాలయంను నిర్మించిందన్నారు. ప్రజలకు ఎక్కువగా రెవెన్యూ కార్యాలయాల్లో పనులు వుంటాయని, ఈ పనులు చూసుకోవడానికి ప్రశాంతమైన వాతావరణంను ఈ కొత్త కార్యాలయం కల్పిస్తోంద న్నారు. ఎంపీ రెడ్డప్ప మాట్లాడుతూ ప్రజలకు ఎక్కువగా రెవెన్యూ సేవలు పొందడానికి ఆర్డీఓ కార్యాలయాలకు వస్తారని, మంచి వాతా వరణంలో ప్రజల కోసం ఈ కొత్త భవనంను నిర్మించడం జరిగిందన్నారు. కలెక్టర్ సగిలి షన్మోహన్ మాట్లాడుతూ గ్రూప్-4లో ఎంపికైన నియామక పత్రాలు అందుకొన్న ఉద్యోగులు విధి నిర్వహణను బాధ్యతతో చేపట్టాలన్నారు. ప్రజలకు అవసరమైన సేవలను సకాలంలో అందించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం నారాయణస్వామి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డిలు గ్రూప్-4లో ఎంపికై జిల్లాకు కేటాయించబడిన 66 మందికి నియామక పత్రాలు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ అముద, డిఆర్ఓ రాజశేఖర్, రాష్ట్ర విదేశీ వ్యవహారాల సలహాదారులు, మాజీ ఎంపీ జ్ఞానేంద్రరెడ్డి, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ ఎంసి విజయానందరెడ్డి, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ బుల్లెట్ సురేష్, రాష్ట్ర ఈడిగ కార్పొరేషన్ ఛైర్మన్ శాంతి, సాంఘీక సంక్షేమశాఖ డిడి డాక్టర్ రాజ్యలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మి, ఆర్డీఓ డాక్టర్ రేణుక, జడ్పీ వైస్ ఛైర్మన్ భూమిరెడ్డి ధనంజయరెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు కిరణ్మయి, లక్ష్మీప్రసన్నలు, కలెక్టరేట్ ఎఓ కులశేఖర్, రాష్ట్ర రెవెన్యూ సంఘం ఉపాధ్యక్షులు అమరనాధ్, డిప్యూటీ మేయర్లు ఆర్.చంద్రశేఖర్, రాజేష్‌కుమార్‌రెడ్డిలు, జిల్లా విఆర్ఓల సంఘ అధ్యక్షుడు బాలాజీరెడ్డి, ప్రధాన కార్యదర్శి పద్మనాభం, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



ఆర్డీఓ కార్యాలయ నూతన భవనంను ప్రారంభిస్తున్న డిప్యూటీ సిఎం నారాయణస్వామి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలు

# కోతలతో తల్లడిల్లుతున్న గ్రామీణ ప్రజానీకం..!

**-ఎప్పుడు వస్తుందో..ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి -రాత్రిపూట ఉక్కపోత..దోమల బెడద**
**-తాగునీటికి తప్పని ఇబ్బందులు -అల్లాడిపోతున్న చిన్నారులు..వ్యాధిగ్రస్తులు**



నారాయణవనం, అక్టోబర్ 13 ప్రభాతవార్త : గత కొద్దిరోజులుగా పుత్తూరు, సత్యవేడు నియోజకవర్గంలో ఎండలు మండుతున్న తరుణంలో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఉదయం9గంటలకే ఎండలు చుక్కలు చూపించడంతో ప్రజలు ఇళ్లు, ఆఫీసులు, కార్యాలయాలు వదిలి బయటకు రావడానికి బయపడుతున్నారు. ఇదే సమయంలో విద్యుత్ సరఫరాలో పలు సార్లు అంతరాయం కలిగించడం వల్ల చిన్నపిల్లలు, రోగులు, మంచానికే పరిమితమైన వ్యాధిగ్రస్తులు వారి పరిస్థితులు దయనీయంగా మారింది. ఓ పక్క ఉక్కపోత.. మరో పక్క దోమల బెడదతో తల్లడిల్లిపోతున్నారు. ఎప్పుడు లేని విధంగా గత కొద్దిరోజులుగా మాత్రం ఇఎల్ఆర్ పేరుతో పగటి పూట, రాత్రి గంట తరబడి కరెంట్ కట్ చేస్తున్నారు. పుత్తూరు, నారాయణవనం మండలకేంద్రాలు తప్పనిచ్చి మిగిలిన గ్రామీణా ప్రాంతాలకు కరెంట్‌ను ఓవర్‌లోడ్ పేరుతో కట్ చేస్తున్నారు. మండల కేంద్రాల కరెంట్ ఇచ్చేటప్పుడు గ్రామీణా ప్రాంతాలకు కూడా ఇవ్వాలి కదా అంటూ ప్రశ్నిస్తున్నారు. గ్రామీణా ప్రాంతాలోని వినియోగదారులు కూడా బిల్లులు కడుతున్నాము కదా అంటూ ప్రశ్నిస్తున్నారు. దళితవాడలపై అయితే మరింత చిన్నచూపు అయ్యింది. ఇక్కడ 200 యూనిట్ల వరకు ఉచితం వల్ల బిల్లులు కట్టరు. కాబట్టి దళితవాడకు అయితే ఇష్టాను సారంగా కరెంట్ సరఫరాలో కోత విధిస్తున్నారు. కరెంట్‌ను కనీసం అరగంట గానీ గంట గానీ కట్ చేస్తే పెద్దగా ఎఫెక్ట్ కనిపించేది కాదు. అయితే రెండు నుంచి మూడు గంటల పాటు యధావిధిగా కోత విధించడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యుత్‌శాఖ అధికారులు మాత్రం సమాధానం చెప్పుకోలేక తికమకపడుతున్నారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు కోత విధిస్తున్నట్టు చెప్పుకుంటున్నారు. పగటి పూట కన్న రాత్రి పూట అయితే ఏ సమయానికి కరెంట్‌ని కట్ చేస్తారో అని గ్రామీణా ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అర్ధరాత్రి సమయంలో కరెంట్ కట్ చేయడం వల్ల చిన్నారులు, రోగులు పడే బాధలు వర్ణానీతం. కరెంట్ కట్ అయితే చాలు దోమల దాడి మొదలు పెట్టడంతో రాత్రంతా జాగారం చేయాల్సిన దుస్థితి కలుగుతోంది. దీంతో కొత్త కొత్త రోగాలు వ్యాపిసు_న్నది. ఇప్పటికే అన్ని గ్రామాల్లో చాలా మంది వరకు జ్వరం, దగ్గు, జలుబు, తలనొప్పులు, శరీర నొప్పులతో బాధపడుతున్నారు. ఇదంతా ఒక ఎత్తు అయితే తాగునీటి కరెంట్ ఎప్పుడు వస్తుందో..ఎప్పుడు ఆఫ్ అవుతున్నదో తెలియని పరిస్థితి. కావున విద్యుత్‌శాఖ జిల్లా ఉన్నత అధికారులు స్పందించి కరెంట్ సమస్యను పరిస్కరించాలని కోరుతున్నారు. లేని పక్షంలో అన్ని చోట్ల ఆందోళనకు దిగుతామని గ్రామీణా ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# రాత్రిలో చలి... పగలు వేడి

కోట,అక్టోబర్ 13 ప్రభాతవార్త : పగలు వేసవిని తలపించేలా ఎండ.. రాత్రి మంచు కరుస్తూ చలి వాతావరణం నెలకొంది. తిరుపతి జిల్లాలో అక్టోబరులోనూ వేసవిని తలపిస్తూ ఉష్ణోగ్రతలు భగ్గమంటున్నాయి. సరైన వర్షాలు కురవకపోడవంతో భూతాపం కొనసాగుతుంది. బయట వాతావరణం రాత్రి కొంత చల్లబడుతున్నా ఇళ్లల్లో ఉక్కపోతతో ఇక్కట్లు తప్పటం లేదు.సాగు,గృహవాణిజ్య, విద్యుత్తు డిమాండ్ భారీగా పెరిగింది.వారం రోజులగా ఎండలు మండిపోతున్నాయి. జిల్లాలో వాతావరణ మండ వేసవిని తలపిస్తోంది. భానుడు ప్రతాపం చూపిస్తున్నాడు సాధారణంగా ఉటా ఈ సమాయానికి వర్షాలతో ఆహ్లాదకరంగా ఉండేది. ఈ సారి పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది అక్టోబరు రెండు వారంలోకి వచ్చినా వాతావరణం చల్లబడటంలేదు. వేసవి మాదిరిగా ఉధయం 9 గంటల నుంచి ఉక్కపోత మొదలైపోతోంది.సాయంత్రం 5 గంటల వరకు వేడి గాలులతో జనాలు అల్లాడిపోతున్నారు. సగటు ఉష్ణోగ్రత గరిష్టంగా 35 డీగ్రిలు వరకు నమోదువుతోంది. గత నెలలో వరుణుడు కరుణించినా.. ఈ తర్వాత ముఖం చాటేశాడు. రాత్రి వేళల్లో మంచు సైతం ఇబ్బంది పెడుతోంది.

**జ్వరాలుతో సతమతం:**

వాతావరణంలో మార్పులు ప్రజల జీవన శైలిపై ప్రభావం చూపుతోంది. పల్లెలు, ప్టటణ ప్రాంతాల్లో కాలానుగుణంగా వ్యాధులు ప్రజలుతున్నాయి. ఆసుపత్రులు, ల్యాబ్‌లో కిటకిటలాడుతున్నాయి. డెంగీ, మలేరియా, టైపాయిడ్, వైరల్ జ్వరాలు భారిన పడుతున్నారు. ఉదయం పూట బయటకు వెళ్లేందుకు భయపడుతున్నారు. విద్యుత్ వినియోగం పెరుగుతోంది. ఇదే అదనుగా అనధికార కోతలు పల్లెలు అమలువుతున్నాయి.



**అన్నదాతలు ఆందోళన:**

ఓ వైపు వర్షాభావ పరిస్థితులు .. మరో వైపు రాణెత్తిస్తున్న ఎండలు అన్నదాత పాలిటి శాపంగా పరిణమిస్తున్నాయి. జిల్లాలో చాలమండలాల్లో రైతులకు కంటిమీద కునుక ఉండట్లేదు. అధిక ఉష్ణోగ్రతల నుంచి పంటలను కాపాడుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు.నీరందక శివారు ప్రాంతాల వారు సతమతమవుతున్నారు. వాతావణంలో తేమ శాతమూ పెరుగుతోంది.

# గురుకులం రోడ్డు వద్ద బ్రాందీషాపు వద్దు

కోట, అక్టోబర్ 13 ప్రభాతవార్త : కోటలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలకు వెళ్లే దారిలో అధికారులు ప్రభుత్వ మద్యం దుకాణాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. దీంతో గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం ప్రతి వారం వివిధ ప్రాంతాల నుంచి తమ బిడ్డలను చూసేందుకు తల్లిదండ్రులు రాకపోకలు సాగిస్తుంటారు. అయితే ఇక్కడ మద్యం దుకాణాన్ని ఏర్పాటు చేస్తే వివిధ అసాంఘిక కార్యకలాపాలు జరిగే అవకాశం ఉందని ఆ ప్రాంత వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయులు ఈ పాఠశాలకు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. మందుబాబులు ఆ ప్రాంతంలోని చెట్ల మధ్య మద్యం సేవించి ఇబ్బందులకు గురిచేసే అవకాశం ఉందని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బడి, గుడి ఉన్న ప్రాంతాల్లో మద్యం దుకాణం ఉండకూడదన్న నిబంధనలు అధికారులు విస్మరించారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇక్కడ ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వ మద్యందుకాణాన్ని ఇతర ప్రాంతానికి తరలించాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఆ ప్రాంత ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

### చంద్రబాబును ఏం చేయదలచుకున్నారు...
# కార్పోరేట్ చికిత్స అందించాలి

**- హెల్త్ బులెటిన్ విడుదల చేయాలి - ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్**



కుప్పంలో నిరసన తెలుపుతున్న ఎమ్మెల్సీ

కుప్పం, అక్టోబర్ 13 ప్రభాతవార్త :తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడును వైఎస్సార్సీ ప్రభుత్వం జైలులో ఉంచి ఏం చేయదలచుకుందని ఎమ్మెల్సీ, కుప్పం టిడిపి సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. శుక్రవారం కుప్పంలో తెదేపా నేతలు చంద్రబాబు ఆరోగ్యంపై ఆందోళన వ్యక్తం చేస్తూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించారు. వి వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మెల్సీ డా॥ కంచర్ల మీడియాతో మాట్లాడారు. 14 ఏళ్లు సిఎంగా పనిచేసిన వ్యక్తిని 34 రోజులుగా జైలులో ఉంచి కనీస వసతులు కల్పించడం లేదని పేర్కొన్నారు. తాజాగా చంద్రబాబు నాయుడు అస్వస్థతకు గురికావడంతో పాటు చర్మసంబంధిత సమస్యలతో బాధపడుతున్నారన్నారు. ఇలాంటి సమయంలో చంద్రబాబు ఆరోగ్యం పట్ల దుర్మార్గంగా వ్యవహరిం చడం చూస్తే ఏదో కుట్ర కోణం జరుగుతోందనే అనుమానాలు తలెత్తుతున్నాయన్నారు. అసలు చంద్ర బాబును ఏ చేయదల చుకున్నారని ప్రశ్నించారు. చంద్రబాబుకు అన్యాయం జరిగితే రాష్ట్రం తగలబడిపోతుందని హెచ్చరించారు. వెంటనే చంద్రబాబు నాయుడును కార్పోరేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించాలని డిమాండ్ చేశారు. ఆయన ఆరోగ్యంపై హెల్త్ బులెటిన్ విడుదల చేయాలన్నారు. లేకుంటే రాష్ట్రాన్ని స్థంభింప జేస్తామని పేర్కొన్నారు. ప్రజలు రాష్ట్రంలో జరుగుతున్న ప్రతి అంశాన్ని పరిశీలిస్తు న్నారని వచ్చే ఎన్నికల్లో వైకాపాపై కసితో ప్రజలు తెదేపాకు ఓట్లేస్తారని పేర్కొన్నారు. కుప్పం ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ కోట్లమంది ఆరోగ్యం కోసం చంద్రబాబు కృషి చేశారని నేడు అలాంటి వ్యక్తిని వైకాపా ప్రభుత్వం జైలులో ఉంచి శారీరక ంగా, మానసికంగా క్షోభకు గురిచేయడం తగదన్నారు. ప్రజలే తిరుగుబాటు చేసే పరిస్థితి తెచ్చుకోవద్దని ప్రభుత్వానికి హితువు పలికారు. కార్యక్రమాల్లో నేతలు సాంబశివం,కాణిపాకం వెంకటేష్, కె.కన్నన్, పార్థసారథి, రామచంద్ర, రాజగోపాల్, బాలాజీ,సుబ్బు, వేణు, రవి,గోవిందరాజులు, ఈశ్వర్, చంద్రకళ, నామాలప్ప, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భూ ఆక్రమణదారులపై తహశీల్దార్ ఉక్కుపాదం

**- కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూములు స్వాధీనం**



ఓజిలి, అక్టోబర్ 13 ప్రభాతవార్త : భూముల ధరలు ఆకాశాన్ని అంటు తున్నాయి. ఓజిలి మండలం లోని మాచవరం గ్రామ సర్వే నంబర్ 207, 226 సర్వే నంబర్‌లో గల కోట్లాది రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూములను అక్రమార్కులు ఆక్రమిస్తున్నారు. రాజకీయ పరపతిని ఉపయోగించి ప్రభుత్వ భూములను కబ్జా చేసి ఏళ్ల తరబడి ఆ భూముల్లో నిమ్మ, సవక, జామాయిల్, మినుము పంటలు సాగు చేస్తూ అనుభవిస్తున్నారు. ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన ఓజిలి తహశీల్దార్ శివరామ సుబ్బయ్య కోట్ల రూపాయల ప్రభుత్వ భూములను ఆక్రమణదారుల నుంచి శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. రెవెన్యూ రికార్డులను పరిశీలించి అన్ని భూములకు పట్టాలు లేకపోగా వాటిపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసు బందోబస్తుతో ఆ భూమును స్వాధీనం చేసుకున్నారు. ఆక్రమితదారులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు ఉంటే వాటిని తమ వద్దకు తీసుకురావాలని సూచించారు. తమ అనుమతి లేకుండా ఆక్రమిత భూముల్లోకి ఎవరు ప్రవేశించినా ఉపేక్షించేది లేదని వారిపై కఠిన చర్యలు తీసుకొని విలువైన ప్రభుత్వ భూములను కాపాడుతామని హెచ్చరించారు. తహశీల్దార్ పర్యవేక్షణలో సీఐ వైవీ సోమయ్య, ఓజిలి ఎస్ఐ డి.ఆదిలక్ష్మి, ఎస్ఐలు, రెవెన్యూ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

# రానున్న రోజుల్లో టిడిపి ఉగ్రరూపం చూస్తారు

**-ఉన్న మాటలంటే సిగ్గు లేని రోజా... నా కారుపై దాడి చేయించింది- గాలి భానుప్రకాష్**



దాడికి గురైన గాలి భానుప్రకాష్

నగరి, అక్టోబరు 13 ప్రభాతవార్త: నగరి ఏరియా ఆస్పత్రి వద్ద గాలి భానుప్రకాష్,బాబుతో నేను కార్య క్రమం, కార్యకర్తల పరామర్శలు అనంతరం జనసేన కాపు సంక్షేమ సేన ఆధ్వర్యంలో జరగనున్న రైతు లకు అన్నదాన కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళుతున్న సమయంలో ఈ దాడికి వైసీపీ నాయకులు, కార్యకర్తలు రాళ్ళతో, కర్రలతో నాపై దాడికి పాల్పడ్డారని నగరి టీడీపీ ఇన్‌చార్జి గాలి భానుప్రకాష్ వాపోయారు. ముందస్తు ప్రణాళిక ప్రకారం స్పీడ్ బ్రేకర్ వద్ద కాపు గాచి కారుపై దాడి చేసి వైసీపీ గూండాలుగా ప్రవర్తించారన్నారు. క్షణాల్లో సమాచారం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మంత్రి రోజా ఇంటిపై దాడికి యత్నించిన తెలుగుదేశం శ్రేణులని గాలి భానుప్రకాష్ వారించారు. ఓంశక్తి ఆలయం వద్ద నగరి తెలుగుదేశం శ్రేణులను వెళ్ళనీయకుండా పోలీసులు అడ్డుకున్నారు. ఒక్క సారిగా వేలాదిగా తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు దూసుకు రావడంతో పోలీసులు చేతులెత్తేశారు. పోలీస్‌స్టేషన్ వద్ద రోడ్డుపై కూర్చుని ధర్నా చేసి దాడి చేసిన వారిపై కేసు పెట్టారు. అనంతరం గాలి భానుప్రకాష్ విలేకరులతో మాట్లాడుతూ సిగ్గు లేని రోజా ఉన్న మాటలు అంటే ఉలికిపాటుతో అభివృద్ధి చేయడం చేతగాక ఈ రోజు నా కారుపై దాడి చేయడం దుర్మార్గం.

### దాడులకు భయపడం... పోరాడతాం : గంజి మాధవయ్య

పుత్తూరు, అక్టోబరు 13 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీకి నగరి నియోజకవర్గ ప్రజల్లో నానాటికీ పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక వైసిపి వర్గీయులు టిడిపి నగరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గాలి భానుప్రకాశ్‌పై భౌతిక దాడికి దిగారని టిడిపి చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షుడు, పుత్తూరు మాజీ ఎంపిపి గంజి మాధవయ్య శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయితే తాము దాడులకు భయపడేది లేదని, ప్రజల కోసం అధికార పార్టీ దౌర్జన్యానికి ఎదురునిలిచి పోరాడతామని స్పష్టం చేశారు. ఇటీవల కాలంలో భానుప్రకాశ్ తన రాజకీయ విమర్శలకు పదును పెట్టడంతో వైసిపి క్యాడర్ ఉక్కిరిబిక్కిరి అవుతోందని ఎద్దేవా చేశారు. రాజకీయంగా ఎదుర్కోలేక భౌతిక దాడులకు పాల్పడుతున్నారని, ప్రజాస్వామ్యంలో ఈ రకమైన వైఖరి అనుసరణీయం కాదని అభిప్రాయం వ్యక్తం చేశారు.

### భానుప్రకాశ్‌పై వైసిపి వర్గీయుల దాడి హేయం : గాలి గోపినాథ్

పుత్తూరు, అక్టోబరు 13 ప్రభాతవార్త:తెలుగుదేశం పార్టీ నగరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గాలి భానుప్రకాశ్‌పై వైసిపి వర్గీయులు దాడి చేయడం హేయమైన చర్య అని ఐటిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గాలి గోపినాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అన్నదానం కార్యక్రమంలో పాల్గొనేందుకు నగరి ప్రభుత్వాస్పత్రికి వెళుతున్న భానుప్రకాశ్‌పై వైసిపి నాయకులు దాడి చేసి ఆయన వాహనాన్ని ధ్వంసం చేశారని తెలిపారు. గత ఎన్నికల్లో ఓడినా నిత్యం ప్రజల్లో వుంటూ వారి బాగోగులు విచారిస్తున్న భానుప్రకాశ్‌కు, టిడిపికి నగరి నియోజకవర్గంలో ఆదరణ పెరిగిందన్నారు. గతంలో నగరిలో దౌర్జన్యం చేసే సంస్కృతి లేదన్నారు.

# చిత్తూరు అభివృద్ధికి కలసికట్టు కృషి

**- మున్సిపల్ సమావేశంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆరణి

చిత్తూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త: చిత్తూరు నగర అభివృద్ధికి కలసికట్టుగా ముందడుగు వేయాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో శుక్రవారం మేయర్ అముద అధ్యక్షతన మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని డివిజన్లలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలన్నారు. నగరంలో అసంపూర్తిగా వున్న క్రిమిటోరియం పనులు పూర్తి చేయడంతో పాటు డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకొంటు న్నామన్నారు. అలాగే టిడ్కో ఇళ్ళల్లో మిగిలిన పనులను పూర్తి చేసి త్వరలో లబ్దిదారులకు అందించడానికి చర్యలు తీసుకొంటామన్నారు. అర్హులైన ప్రతి మహిళలకు ఇంటి స్థలం, ప్రభుత్వ ఇల్లు మంజూరుకు చర్యలు చేపట్టామన్నారు. నగర పరిధిలోని కొన్ని రహదారులు ఆక్రమణకు గురి అయ్యాయని, వీటిపై కోర్టుల్లో నడుస్తున్న కేసులను పక్కాగా ఫాలో చేయాలన్నారు. అలాగే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రతి వార్డు సచివాలయంను రెండు విడతల్లో 50 లక్షల రూపాయల నిధులు అందుబాటులోకి వచ్చాయని ఈ నిధులను అత్యధిక ప్రాధాన్యత కల్గిన ప్రజోపయోగ పనులకు ఖర్చు చేయాలన్నారు.

**టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సరెండర్ :**

మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో టిపిఓగా విధులు నిర్వహిస్తున్న మురళీకృష్ణను డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్‌కు సరెండర్ చేయాలని సమావేశం తీర్మానం చేసింది. గాండ్లపల్లి గ్రామం రెడ్స్‌పేట ప్రాంతంలో 12,164 చదరపు అడుగుల స్థలంలో 2,400 చదరపు అడుగుల స్థలంను లీజు పద్ధతిలో కేటాయింపుకు సమావేశం ఆమోదించింది. మున్సిపల్ కార్పొరేషన్‌కు లీగల్ అడ్వయిజర్‌గా వి.లోకనాథరెడ్డిని నియమించడానికి కౌన్సిల్ సమావేశం ఆమోదం తెలిపింది. అలాగే 15వ ఆర్థిక సంఘం ప్రతిపాదనలు మంజూరు చేసిన 4.51 కోట్ల ఊపాయల వార్షిక అభివృద్ధి ప్రణాళికను ప్రభుత్వ ఆమోదం కోసం పంపడానికి సమావేశం ఆమోదించింది. ఈ సమావేశంలో కమీషనర్ డాక్టర్ జె.అరుణ, డిప్యూటీ మేయర్లు ఆర్.చంద్రశేఖర్, రాజేష్‌కుమార్‌రెడ్డిలు, కార్పొరేటర్లు, కో-అప్షన్ సభ్యులు, అధికారులు హాజరయ్యారు.

# అన్నీ తప్పులే...!

**-సామాజిక తనిఖీలో జరిమానాల వెల్లువ**



సిబ్బందిని ప్రశ్నిస్తున్న ఉపాధి ఉన్నతాధికారులు

చౌడేపల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త : ఉపాధి పనుల సామాజిక తనిఖీల్లో పలు పంచాయతీల్లో రికార్డుల నిర్వహణ తప్పుల తడకగా మారాయి. ఆగ్రహించిన ఉన్నతాధికారులు వారికి జరిమానాలు విధించారు. స్థానిక మండల పరిపాలనా భవన సముదాయంలో 16వ విడత ఉపాధిహామీ సామాజిక తనిఖీ బహిరంగ సభ జరిగింది. మండలంలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఉపాధిహామీ, గృహనిర్మాణం, సచివాలయాలు, సిరికల్చర్, ఇరిగేషన్ సంయుక్తంగా రూ. 9కోట్ల విలువ చేయు 1672పనులు నిర్వహించారు. మండలంలోని పలు పంచాయతీల్లో కిందిస్థాయి అధికారులు, సిబ్బంది ఆయా పనులకు రికార్డులు సక్రమంగా నిర్వహించక పోవడం, గృహ నిర్మాణంలో పొరపాట్లు దొర్లడం వంటివి సామాజిక తనిఖీ అధికారులు గుర్తించారు. అంతే కాకుండా భూమి తక్కువగా వుండి, మొక్కలు అధికంగా మంజూరు చేసి నిధులు కేటాయించడాన్ని సభదృష్టికి తెచ్చారు. దీంతో పిడి గంగాభవానీ వారిపై అసహనం వ్యక్తం చేయడమే కాకుండా వారందరికీ జరిమానాలు విధించారు. భూగర్భవనరుల అభివృద్ధి పనులకు, పండ్లతోటల పెంపకానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె కోరారు. జగనన్న హౌసింగ్ పనుల్లో 90పని దినాలుంటాయన్నారు. అనంతరం ఉపాధి పనులపై అవగాహన కల్పించారు. డివిఓ భాగ్యలక్ష్మి, ఎపిడిలు శ్రీనివాసులు, నీలిమ, ఎస్ఆర్పీ రాజ, ఎంపిపి గాజుల రామ్మూర్తి, సింగిల్‌విండో ఛేర్మన్ రవిచంద్రారెడ్డి, ఎంపిడిఓ సుధాకర్, ఉపాధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, ఎంపిటీసీ తొండా శ్రీరాములు, సర్పంచులు శ్రీరామ్ భరత్‌వరుణ్, ఓబులేసు, ఓబుల్‌రెడ్డి, సచివాలయ అధికారులు, కార్యదర్శులు, రైతులు పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్షుడిగా పి.భాస్కర్

**చిత్తూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త:** జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా పోతుగారి భాస్కర్ నియమితులయ్యారు. ఈ మేరకు పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు డిసిసి అధ్యక్షుడిగా పోతుగారి భాస్కర్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్ఆర్ పురం మండలంకు చెందిన పోతుగారి భాస్కర్ సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీలో వున్నారు. పార్టీకి ఇతను చేసిన సేవను గుర్తించిన ఆ పార్టీ అధిష్టానం ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో డిసిసి అధ్యక్షుడిగా పోతుగారి భాస్కర్‌ను నియమించింది.

## నగర కాంగ్రెస్ అధ్యక్షుడిగా టిక్కి రాయల్



**చిత్తూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త:** చిత్తూరు నగర కాంగ్రెస్ అధ్యక్షుడిగా మరోసారి టిక్కి రాయల్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్రంలోని 8 నగరాలకు కాంగ్రెస్ అధ్యక్షులను నియమిస్తూ పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ఉత్తర్వులు జారీ చేశారు. చిత్తూరు నగరానికి చెందిన టిక్కి రాయల్ దీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. టిక్కి రాయల్‌ను మరోసారి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమించింది.

## పక్కాగా రికార్డుల నిర్వహణ : డీఎస్పీ

**గుడిపాల, అక్టోబర్ 13 ప్రభాతవార్త:** పోలీస్ స్టేషన్‌లో పక్కాగా రికార్డుల నిర్వహణ వుండాలని చిత్తూరు డీఎస్పీ శ్రీనివాసమూర్తి పేర్కొన్నారు. గుడిపాల పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం డీఎస్పీ శ్రీనివాసమూర్తి అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో పలు రికార్డులను పరిశీలించిన డీఎస్పీ పెండింగ్ కేసులపైఆరాతీశారు.పెండింగ్‌లోవున్నకేసులనుత్వరితంగాపూర్తిచేయాలనిపోలీసులను ఆయన ఆదేశించారు. వెస్ట్‌సర్కిల్‌ఇన్స్ పెక్టర్‌రవిశంకర్‌రెడ్డి,ఎఎస్ఐలుమునివేలు, చలపతిలు, ఇతర స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమానస్పదంతో మైనర్ బాలిక మృతి!



**పెనుమూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త:** అనుమానస్పదంతో ఓ మైనర్ బాలిక మృతి చెందిన సంఘటన శుక్రవారం పెనుమూరులో జరిగింది. పోలీసుల వివరాల మేరకు వివరాలిలా వున్నాయి. స్థానిక అంబేద్కర్ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ కృష్ణారెడ్డి కుమార్తె(16) స్థానిక జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరం చదువుతుంది. అయితే మధ్యలో చదువు ఆపివేసి ప్రస్తుతం ఇంట్లోనే వుంటుంది. శుక్రవారం ఉదయం తల్లిదండ్రులు ఇంట్లో లేని సమయంలో ఫ్యానుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొంది.కుటుంబసభ్యులుఇంట్లో లేకపోవడంతో స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందజేశారు.వెంటనేపోలీసులుసంఘటనాస్థలంచేరుకొనిబాలికలు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చిత్తూరుప్రభుత్వఆసుపత్రికితరలించికేస నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అనిల్‌కుమార్ తెలిపారు.

## సంపూర్ణ ఆరోగ్యమే జగనన్న సురక్ష లక్ష్యం : ఎంపీపీ



**వెదురుకుప్పం, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** సంపూర్ణ ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం తీసుకురావడం జరిగిందని ఎంపీపీ బండి నాగరాణి స్పష్టం చేశారు. మండలంలోని జక్కదొన సచివాలయం ఆవరణంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల వద్దకు మంచి వైద్య సదుపాయాలు తీసుకురావడం కొరకు ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టందన్నారు. విద్యార్థులకు చదువు, గ్రామీణ పేద ప్రజలకు ఆరోగ్యం కల్పించాలని, అదీకూడా ప్రజల వద్దకే వైద్యులను తీసుకురావడం జరిగిందన్నారు. ప్రజలు అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం గంగాధర నెల్లూరు నియోజకవర్గం బూత్ కమీటి కన్వీనర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ జగనన్న అధికారం చేపట్టిన తరువాత సచివాలయ వ్యవస్థ తీసుకువచ్చి పాలనను ఇంటి ముందుకు తెచ్చారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు శ్రీనాథ రెడ్డి, కావేరి, ఎంపిడివో సుధాకర్‌రావు, పచ్చికాపల్లం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సురేఖ, ఇవోపిఆర్‌డి పురుషోత్తం, రాష్ట్ర వైసీపీ సంయుక్త కార్యదర్శి బండి హేమసుందర్ రెడ్డి, నాయకులు వెంకటేష్, గోవిందన్, సచివాలయ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, రోగులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పోటూగారి భాస్కర్

**వెదురుకుప్పం, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** ఏపిసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గె ఆదేశాల మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కెసి.వేణుగోల్ పోటుగారి భాస్కర్‌ను జిల్లా అధ్యక్షులుగా నియమించిన్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తన పై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్ష పదవి తనకు కేటాయించడంకు కృషి చేసిన పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రమరాజుకు, మాజీ ఎంపీ చింతమోహన్‌కు, ఏపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్‌కు ప్రత్యేక కృతజ్ఞ.తలు తెలిపారు.

## చంద్రబాబకు ఏదైన జరిగితే జగన్‌దే బాధ్యత

**వెదురుకుప్పం, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా వెదురుకుప్పం మండలం కురివికుప్పం పంచాయతీలో ఇంటింటికి వెళ్ళి బాబుతో నేను కరపత్రాలు పంపిణీ చేశారు. చంద్రబాబుకు ఏదైన జరిగితే రాష్ట్ర ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం రైతు కార్యదర్శి నాధముని రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు బాలముని రెడ్డి, బూత్ కమిటీ కన్వీనర్ శంకర్, నాయకులు వరప్రసాద్, రామచంద్రయ్య, సిద్దముని రెడ్డి, హనుమంత రెడ్డి, రామయ్య శెట్టి, గురవయ్య శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుండి కాణిపాకంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు

**కాణిపాకం, అక్టోబర్ 13 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామి వారి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీమరగదాంభిగా సమేత మణికంఠేశ్వ రాలయంలో ఈనెల 15 నుండి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ ఎ.వెంకటేశు తెలిపారు. ప్రతి ఏటా ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తుంటారు. ఈమేరకు ఈఏడాది ఈనెల 15 నుండి 24 వరకు ఉత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా ప్రతిరోజూ కుంకుమార్చన, రాత్రి గ్రామోత్స వం వుంటుందని ఈఓ వెంకటేశు తెలిపారు. ఈఉత్సవాల్లో భక్తులు, ఉభయదారులు, గ్రామస్థులు, పాల్గొని అమ్మవారి తీర్థ, ప్రసాదాలను స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## గ్రామాల్లో జ్వరాలపై అవగాహన కల్పించాలి



**తవణంపల్లె, అక్టోబర్ 13 ప్రభాతవార్త:** గ్రామాల్లో ప్రజలకు జ్వరాలపై అవగాహన కల్పించాలని జిల్లా మలేరియా అధికారి శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రం తవణంపల్లె పీహెచ్‌సీని తనిఖీ చేశారు. ఈసందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే మండలంలో అధికంగా జ్వరాలు ప్రబలుతున్నందున అన్ని గ్రామాల్లో జ్వరపీడితులను గుర్తించి వెంటనే చికిత్సలు అందించాలని సూచించారు. అలాగే ప్రతి ఇంటిలో ప్రతే శుక్రవారం డ్రైడే పాటించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని శ్రీనివాసులు సూచించారు. ఈకార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక, దాత్రేయ చౌదరి, హెల్త్ అసిస్టెంట్ సుబ్రమణ్యంరెడ్డిలతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సచివాలయాల బలోపేతానికి సిబ్బంది కృషి చేయాలి

**తవణంపల్లె, అక్టోబర్ 13 ప్రభాతవార్త:** సచివాలయాల బలోపేతానికి సిబ్బంది కృషి చేయాలని ఎంపీపీ పట్నం ప్రతాప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో అరగొండ సచివాలయం1, సచివాలయం 2 సిబ్బంది, సచివాలయ కన్వీనర్లుతో అభివృద్ధి కార్యక్రమాల అమలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ అభివృద్ధికి సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు కృషి చేయాలన్నారు. ఈసమావేశంలో మండల వైకాపా నాయకులు భారతి మధుకుమార్, జి.కరీం, స్థానిక సర్పంచ్ మల్లుదొరై ప్రశాంత్ కుమార్, సచివాలయ కన్వీనర్లు అరగొండ కిషోర్‌కుమార్‌రెడ్డి, సందీప్‌రెడ్డి పార్థసారధిరెడ్డి, ప్రశాంత్‌కుమార్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## రేపు ఉచిత కంటి వైద్యశిబిరం

**కుప్పం, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** సాయిమాతా సేవా ట్రస్ట్, బెంగళూరు శారద కంటి ఆస్పత్రి అధ్వర్యంలో ఈనెల 15వతేది కుప్పం బాలుర హైస్కూల్‌లో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డిఎన్ జగదీష్‌బాబు తెలిపారు. కంటి జబ్బులతో బాధపడేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 9391833999నెంబరును సంప్రదించాలని కోరారు.

## ప్రజాసేవ అదృష్టంగా భావించి అధికారులు పనిచేయాలి

– జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

**గుడుపల్లె, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** ప్రజాసేవ చేయడం అదృష్టంగా భావించి అధికార యం త్రాంగం పనిచేయాలని జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు ఆదేశించారు. శుక్రవారం స్థానిక రాళ్ల గంగమ్మ ఆలయం వద్ద జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమాన్ని జెసి నిర్వహించారు. స్పందనలో వచ్చిచన సమస్యలపై వెంటనే అధికారులు స్పందించి పరిష్కరించి తద్వారా అర్జీదారులను సంతృప్తి పరచాలన్నారు. అర్జీల పరిష్కారంలో అలసత్వం చూపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. 15రోజుల్లోగా అర్జీలను పరిష్కరించాలని అలా కుదరని పక్షంలో ఎందుకు చేయలేదో అర్జీదారులకు సమాచారం తెలియజేయాలన్నారు. పిఓఎల్ఆర్‌ను సక్రమంగా నిర్వహించి రీసర్వే పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు మురళీకృష్ణ, ప్రభాకర్, శంకర్, రబ్బానీబాషా,నరసింహులు, డా॥ రాజ్యలక్ష్మి, రవిచంద్రన్, వెంకటరమణారెడ్డి, లక్ష్మి, బ్రహ్మానందరెడ్డి, ఓంకార్‌రావు, మూర్తి, రవికుమార్, తహశీల్దార్ గుర్రప్ప, ఎంపిడిఓ తాజ్ మస్రూర్, వివిధ శాఖల అధికారులు, ఎంపిపి వరలక్ష్మి, జడ్పీటిసి కృష్ణమూర్తి , కన్వీనర్ రామకృష్ణ, కో కన్వీనర్ రామూర్తి పాల్గొన్నారు.

## కొర్రసాగు రైతులకు లాభదాయకం



**శాంతిపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** కొర్రసాగు రైతులకు లాభదాయకమని ఎఒ అప్పోజి పేర్కొన్నారు. మండలంలోని మొరసనపల్లి ప్రాంతంలో సాగులో ఉన్న కొర్ర, వేరుసెనగ పంటలను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా కొర్రసాగుపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. వేరుసెనగతో పోల్చితే కొర్రసాగు రైతులకు లబ్ది కలిగిస్తుందన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో ఈ కొర్రసాగు సాగవుతుందన్నారు. కార్యక్రమాల్లో వీఎస్ఎ గోవర్ధన్, రైతులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## ప్రజావ్యతిరేక నిర్ణయాలను ప్రశ్నిస్తే వ్యక్తిగత విమర్శలా..?

– జిల్లా భాజపా అధ్యక్షులు జగదీశ్వరనాయుడు



**చిత్తూరురూరల్, అక్టోబరు 13 ప్రభాతవార్త:** వైసిపి ప్రజా వ్యతిరేక పాలన వైఫల్యాలను ఎండగడుతున్నారనే అక్కసుతో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామక్రిష్ణారెడ్డి వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారనీ భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు జగదీశ్వరనాయుడు ఆరోపించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ఇచ్చే నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించి గ్రామీణ ప్రజల హక్కులను కాలరాస్తూ ప్రజాస్వామ్యాన్ని తూట్లు పొడుస్తున్నారన్నారు. నకిలీ మద్యం సరఫరా చేస్తూ పేద ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుకొంటూ వారి జేబులు నింపుకొంటున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుర్గారామక్రిష్ణ, మాజీ శాసన సభ్యులు ఎస్‌పి వెంకటేశ్వరచౌదరి, జిల్లా ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు దామోదరరెడ్డి, ఓబిసి మోర్చా నాయకులు గురుగణేష్, ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి షణ్ముగం, గిరింపేట మండలాధ్యక్షుడు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మినీ జాబ్‌మేళాలో 52మంది ఎంపిక

**చిత్తూరురూరల్, అక్టోబరు 13 ప్రభాతవార్త:** పివికెయన్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన జాబ్‌మేళాలో 52మంది విద్యార్థులు ఎంపిక కాగా అందులో 12మంది పివికెయన్ కళాశాల విద్యార్థులు ఎంపిక కావడం హర్షనీయమని కళాశాల ప్రిన్సిపాల్ డా. పి.జీవనజ్యోతి తెలిపారు. జాబ్ మేళాకు హాజరైన 120మంది అభ్యర్థులను వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి ప్రతిభ చూపిన 52మంది అభ్యర్థులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. కాగా జాబ్‌మేళాను విజయవంతంగా నిర్వహించుటకు సహకరించిన జెకెసి మెంటార్స్ సూర్యప్రకాష్, రేఖలను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ఎంపికైన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్‌తోపాటు జెకెసి కోఆర్డినేటర్ ఎస్.బాబు, కళాశాల అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## జిల్లా, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా భాస్కర్, టిక్కీరాయల్



**చిత్తూరురూరల్, అక్టోబరు 13 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా పోటుగారి భాస్కర్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా టిక్కీరాయల్‌ను నియమించినట్లు ఆల్‌ఇండియా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ కె.సి.వేణుగోపాల్ ఒక ప్రకటన విడుదల చేసారు. ఈ సందర్భంగా భాస్కర్, టిక్కీరాయల్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. అలాగే తమకు ఈ పదవి రావడానికి సహకరించిన పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజుకు, ఇతర పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో దసరా ఉత్సవాలు

**చిత్తూరురూరల్, అక్టోబరు 13 ప్రభాతవార్త:** చిత్తూరు పట్టణం సుందరరాజపురంలోని విజయం పాఠశాల నందు శుక్రవారం దసరా ఉత్సవాలను విజయం విద్యాసంస్థల అధినేత డా.ఎం.తేజోమూర్తి, అకడమిక్ డైరెక్టరు శైలజమూర్తిల అధ్యక్షతన ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతోపాటు విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సాయిలింగేశ్వరునికి రుద్రాభిషేకం

**చిత్తూరురూరల్, అక్టోబరు 13 ప్రభాతవార్త:** చిత్తూరుపట్టణం గిరింపేటలోని శ్రీసత్యసాయి సేవా మందిరంలోని సాయిలింగేశ్వరునికి భక్తుల చేతులమీదుగా రుద్రాభిషేకంను నిర్వహించినట్లు సత్యసాయి సేవా సమితి జిల్లా అధ్యక్ష, కన్వీనర్లు ఎస్.మధుసూదనం, శేషనారాయణలు తెలిపారు. సాయి భక్తులు రుద్రం, చమకం పఠిస్తుండగా సేవా సమతి ఆధ్యాత్మిక ఇన్‌ఛార్జీ కల్పన శకంర్, సావిత్రి, ద్రాక్షాయణిలు పూజలు నిర్వహించారు. అనంతరం అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలను అందజేసారు.

## లిటిల్‌రోస్‌లో ముందస్తు దసరా సంబరాలు

**చిత్తూరురూరల్, అక్టోబరు 13 ప్రభాతవార్త:** గాంధీరోడ్డులోని లిటిల్‌రోస్ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం ముందస్తుగా దసరా పండుగ వేడుకలను నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ డా. బి. గోపాలక్రిష్ణమూర్తి తెలిపారు. చెడు మీద మంచి విజయం సాధించడానికి ప్రతీకగా దుర్గాదేవి మహిషాసురుడు అనే రాక్షసున్ని వధించడాన్ని ప్రజలందరూ అత్యంత కోలాహలంగా విజయదశమి పండుగను జరుపుకోవడం జరిగిందని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు డా. లోహిత్‌కుమార్, పవిత్ర లోహిత్, రాధిక గోపాలక్రిష్ణమూర్తి, అకడమిక్ ఇన్‌ఛార్జీ, అధ్యాపక బృందం, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## కరెంటు తీగ తగిలి బాలుడు మృతి!



**బాలాయపల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త:** డక్కిలి మండలంలోని నరసనాయుడుపల్లి గ్రామానికి చెందిన మోర పెంచలప్రసాద్ నాలుగు సంవత్సరాల బాలుడు విద్యుత్ తీగ తగిలి మృతి చెందాడు. ఎల్‌టి లైన్ కరెంటు తీగ తెగి కింద పడి ఉండగా బాలుడు పెంచలప్రసాద్ తాకడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రసాద్ తల్లిదండ్రులు కూలీ పని చేసుకుని జీవిస్తున్నారు. బాలుడి మృతితో తల్లిదండ్రులు విలపిస్తున్నారు. ఎస్ఐ నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రైతు భరోసాకు 15వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు : ఏడీఏ



**వెంకటగిరి, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** ఈ నెల 15వ తేదీ వరకు రైతు భరోసా కోసం దరఖాస్తులు చేసుకోవచ్చని ఏడీఏ నాగార్జునసాగర్ తెలిపారు. శుక్రవారం నాడు వెంకటగిరి మండల వ్యవసాయ సంచాలకులు వారి కార్యాలయంలో వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించడం జరిగింది. ఏడీఏ నాగార్జున సాగర్ మాట్లాడుతూ సలహా మండలి సభ్యుల సూచనల మేరకు మండల స్థాయిలో రైతులకు కావాల్సిన వ్యవసాయ పథకాల గురించి రబీ సీజనుకు కావలసిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు లభ్యత గురించి వివరించారు. రైతు భరోసాకు ఈ నెల 15వ తేదీ వరకు లాగిన్ ఉంటుందని, అర్హులైన రైతులు దగ్గరలోని రైతు భరోసా కేంద్రంలో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి పి.సుజాత రైతులకు కావలసిన వరి విత్తనాలను త్వరలో ఆర్‌బీకే కేంద్రాల్లో అందుబాటులో ఉంచుతామని తెలిపారు.

## వైసీపీ ప్రభుత్వంతోనే అభివృద్ధి : నేదురుమల్లి



**వెంకటగిరి, అక్టోబర్ 13 ప్రభాతవార్త:** వైసీపీ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని వైసీపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. వెంకటగిరి పట్టణం బంగారుపేటలోని 1, 2 వార్డులలో ఆయన మేలుకొలుపు కార్యక్రమాన్ని నిర్వహించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను ఇస్తున్నట్లు తెలిపారు. ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు మేలు కొలుపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకటరామయ్య, పట్టణ వైసీపీ అధ్యక్షులు ఢిల్లీ బాబు, కౌన్సిలర్లు సుబ్బారావు,నారాయణ, కళ్యాణి, పూజారి లక్ష్మీ, నాయకులు కోటేశ్వరరావు, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీకి పోలేరమ్మ ప్రసాదాలు అందజేత



**వెంకటగిరి, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** ఎంపీ గురుమూర్తికి వెంకటగిరి గ్రామశక్తి పోలేరమ్మ చిత్రపటాన్ని జాతర ప్రసాదాలను వైసీపీ జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అందజేశారు. వెంకటగిరిలోని నేదురుమల్లి భవనంలో రామ్‌కుమార్‌రెడ్డిని ఎంపీ కలిశారు. పోలేరమ్మ జాతర ప్రసాదాలను ఆయనకు అందజేశారు. ఇరువురు పలు అభివృద్ధి పనులపై చర్చించారు.

## సురక్ష క్యాంపులను సద్వినియోగం చేసుకోండి : ఎంపీపీ



**వెంకటగిరి, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ తనూజరెడ్డి తెలిపారు. చెలికంపాడు గ్రామంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును ఆమె పరిశీలించారు. ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మీ, సిబ్బంది పాల్గొన్నారు.

## కార్పొరేట్ తరహాలో జగనన్న వైద్యశిబిరాలు : ఎమ్మెల్యే

**కోట, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** కార్పొరేట్ వైద్యం తరహాలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నట్లు గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాదరావు అన్నారు. వైద్యం కోసం పేదలు అప్పులపాలయ్యే పరిస్థితి రాకూడదని ఆరోగ్య సురక్ష క్యాంప్ ద్వారా చికిత్సలు అందజేస్తున్నట్లు చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి కుటుంబానికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నా వారిని గుర్తించి వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా వైద్యులు పనిచేస్తున్నారని చెప్పారు. ప్రజల ఆరోగ్య భద్రత కోసం ప్రభుత్వం పెద్దపీట వేస్తూ ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మారెళ్ల భవాని, మండల కన్వీనర్ సంపత్‌కుమార్‌రెడ్డి, సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ నరమాల వెంకటరమణయ్య, తిరుపతి పార్లమెంటు మైనార్టీ సెల్ నాయకులు మొబిన్‌బాషా, ఇఓపిఆర్‌డి శ్రీనివాసులు, వాలంటీర్లు, వైద్యులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు ప్రాణాలతో ప్రభుత్వం చెలగాటం

**కోట, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆరోగ్య పరిస్థితిపై ఆందోళనగా ఉందని తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గం టిడిపి కార్యదర్శి తూపిలి రాధాకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన కోటలో మాట్లాడుతూ చంద్రబాబును ప్రజల్లోకి రానివ్వకుండా చేయాలన్నదే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచన అని ఆరోపించారు. చంద్రబాబు బయట ఉంటే ఎన్నికల్లో గెలవలేమని భయం జగన్‌మోహన్‌రెడ్డికి పట్టుకుందన్నారు. వెంటనే చంద్రబాబుకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స అందించాలని డిమాండ్ చేశారు. డిహైడ్రేషన్, స్కిన్ అలర్జీలపై వారంరోజుల క్రితమే చంద్రబాబు ఫిర్యాదు చేసినా సరైన చికిత్స అందించకుండా కనీస వసతులు కల్పించకుండా నిర్లక్ష్యం చేయడాన్ని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. చంద్రబాబు ఆరోగ్యం క్షీణించింది అనడానికి వైద్యులు ఇచ్చిన మెడికల్ రిపోర్టే ఆధారమన్నారు.

## సురక్షలో హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులు పంపిణీ



**తడ, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** తడ మండలం వేనాడు దీవిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. పేర్నాడు, రామాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఈ కార్యక్రమంలో ఇల్లిల్లూ తిరిగి 406 మందిని పరీక్షించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కటారి జయజయరావు మాట్లాడుతూ గ్రామాల్లో వైద్యసేవలు మెరుగుపరిచేందుకు ప్రతి ఇంటికి ప్రభుత్వం ద్వారా ఉచిత వైద్య పరీక్షలు చేసుకునేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఉపయోగపడు తుందన్నారు. తహశీల్దార్‌తో పాటు వేనాడు సర్పంచ్ కె.అన్నపూర్ణ, ఎంపిటిసి కె.నదియా, తడ పిఎసిఎస్ సభ్యుడు కె.వాసుమొదలి, రామాపురం, పేర్నాడు వైద్యాధికారులు జయశ్రీదేవి, ఇలకా రమణయ్య, తిరుపతి వైద్యులు పల్లవి, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు, విత్తనాలు రైతులకు అందజేయాలి



**వడమాలపేట, అక్టోబరు 13 ప్రభాతవార్త:** రబీ సీజన్‌కు అవసరమైన ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు రైతు భరోసా కేంద్రాల్లో అందు బాటులో ఉండేలా చూడాలని వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ పి.సి.చంద్రశేఖర్‌రాజు కోరారు. మండల వ్యవసాయ సలహా కమిటీ సమావేశం శుక్రవారం వడమాల వ్యవసాయ కార్యాలయంలో కమిటీ చైర్మన్ పి.సి.చంద్రశేఖర్‌రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రబీసీజన్‌లో పంట సాగులో ఉన్న సమస్యలు గురించి సభ్యులు అధికారులు చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ సీజన్‌లో రైతులకు కావలసినటువంటి ఎరువులు, పురుగు మందులు విత్తనాలు, అలాగే రైతులకు కావలసిన జిప్సం, జింక్ సల్ఫేట్ వంటి ఎరువులను అందుబాటులో ఉంచాలని కోరారు. సమావేశంలో హార్టికల్చర్ అధికారి వెంకట సౌజన్య, పశు వైద్యాధికారి డా.మురళీధర్‌రెడ్డి, సభ్యులు మునిరెడ్డి, చెంగల్రాజు, జయరామిరెడ్డి, వెంకటముని, వ్యవసాయశాఖ సిబ్బంది మోహన్, యమున, దివ్య, రేఖ, రైతులు పాల్గొన్నారు.

## దసరా సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు



**గూడూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** ఈ నెల 14వ తేది నుంచి 24వ తేదీ వరకు ప్రభుత్వం ప్రకటించిన దసరా సెలవుల్లో ప్రైవేటు పాఠశాలల్లో తరగతులు నిర్వహిస్తే ఆ పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర కన్వీనర్ చిన్న కోరారు. గురువారం గూడూరు పట్టణంలోని ఏబీవీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెలవుల్లో కార్పొరేట్ కొన్ని ప్రైవేట్ పాఠశాలల్లో తరగతులు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు.ప్రభుత్వనిబంధనలకువిరుద్ధంగాపాఠశాలల్లోసెలవుల్లోతరగతులునిర్వహించరాదనిఅన్నారు. సెలవుల్లోతరగతులునిర్వహించేప్రైవేటుపాఠశాలలపైవిద్యాశాఖఅధికారులు నిఘా ఉంచాలని పేర్కొ న్నారు.

## ఎస్సి, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం



**గూడూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** గూడూరు పట్టణంలోని రిటైర్డ్ ఎంప్లాయిస్ భవనంలో గూడూరు డివిజన్ స్థాయి సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. అనంతరం ఏపీఎస్ఈబి అండ్ ఎస్సి, ఎస్టి వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకు న్నారు. ఈ సందర్భంగా గూడూరు డివిజనల్ అధ్యక్షుడుగా వెంకటేశ్వర్లు, డివిజనల్ సెక్రటరీగా సిహెచ్ శ్రీనివాసులు, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు ట్రెజరర్‌గా కాటయ్యను ఎన్నుకున్నారు. అనంతరం డిప్యూటీ జనరల్ సెక్రెటరీ రమేష్ బాబు మాట్లాడుతూ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగులు ఐక్యంగా ఉండాలన్నారు. నిరుపేదలైన ఎస్సి, ఎస్టీలు ఆర్థిక అభివృద్ధి జరగాలంటే ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్లు అమలుచేయాలన్నారు.సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీలు తగ్గించాలి

–సిపిఎం, సిపిఐ నాయకులు ధర్నా



**గూడూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అనేక పేర్లతో విద్యుత్ చార్జీలను విపరీతంగా పెంచిందని దీని వలన పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఎం సెంట్రల్ శాఖ కార్యదర్శి జోగి శివకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ చార్జీల ధరలు తగ్గించాలని గూడూరు పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం, సిపిఐ ఆద్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. సిపిఎం సెంట్రల్ శాఖ కార్యదర్శి జోగి శివకుమార్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎస్సీ, ఎస్టీల వారికి ఉచిత కరెంటు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు కేవలం కాలనీగా ఉంటేనే ఇస్తామని అనేక మంది పేదవారికి ఉచిత విద్యుత్ కట్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సబ్ చార్జీల పేరుతో విద్యుత్ చార్జీలు పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తున్నారన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు వెంకట రామిరెడ్డి, సిఐటియు పట్టణ అధ్యక్షులు బివి రమణయ్య, పట్టణ కార్యదర్శి సురేష్, చంద్రయ్య, కోటి, కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి అడపాల ప్రసాద్, సిపిఐ నాయకులు ప్రభాకర్, శశికుమార్, ఎంబెటి చంద్రయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు నిబంధనలు మేరకు పనిచేయాలి

–ఆర్డీవో పై ధ్వజమెత్తిన ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్



**గూడూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** ప్రభుత్వాధికారులు నిబంధనలకు లోబడి పని చేయలని గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్‌పై అనేక ఆరోపణలు రావడంతో ప్రభుత్వానికి ఫిర్యాదు చేశామని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వరప్రసాద్ రావు వెల్లడించారు. గూడూరు పట్టణంలోని సొసైటీలోని తన నివాసంలో ఎమ్మెల్యే వరప్రసాద్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. అధికారులకు కొన్ని నిబంధనలు ఉంటాయని వాటి ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. గూడూరు ఆర్డీవో పై పలు ఫిర్యాదులు వచ్చాయని వీటిపై ముఖ్యమంత్రికి లేఖ రాశామని తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో ఎక్కడ అవినీతి జరిగినా సహించేది లేదని ప్రజలకు ఏ కార్యాలయంలో అయినా డబ్బులు డిమాండ్ చేస్తే మా దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఏఎంసి చైర్మన్ యమునమ్మ, వైస్ ఎంపిపి పి. చెంగయ్య, నాయకులు కోడూరు మీరారెడ్డి, బొమ్మిడి శ్రీనివాసులు, మంజుల, మన్యం శ్రీనివాసులు, నరసయ్య, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ గ్రావెల్ క్వార్జ్ పల్స్‌ఫర్ క్వారీ నిర్వహిస్తే చర్యలు తప్పవు



**గూడూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** గూడూరు డివిజన్‌లో చిల్లకూరు, గూడూరు, సైదాపురం మండాలల్లో అక్రమ గ్రావెల్ క్వార్జ్ పల్స్ ఫర్ రాయి క్వారీల్లో తవ్వకాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ శుక్రవారం ఆర్డీఓ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వెల్లడించారు. అనంతరం వారు మాట్లాడుతూ పల్స్ ఫర్ రాయి 17 క్వారీలు ఉన్నాయని వాటిల్లో 9 మాత్రమే తవ్వకాలు జరుగుతున్నాయన్నారు. అదే విధంగా గ్రావెల్ క్వారీలో గూడూరులో ఒకటి , ఓజిలిలో 2 మాత్రమే అనుమతులు పొంది ఉన్నారని గూడూరు డివిజన్‌లో క్వార్జ్ క్వారీలు 13 ఉండగా ఐదు క్వారీలుమాత్రమే తవ్వకాలు జరుగుతాయన్నారు. అక్రమ మైనింగ్ తవ్వకాలు జరిగితే అధికారులు అరికట్టడం జరుగుతుందని గూడూరు డిఎస్పి సూర్యనారాయణరెడ్డి, ఆర్డీఓ కిరణ్ కుమార్‌లు అక్రమ మైనింగ్‌లపై ఉక్కుపాదం మోపడం కాయమన్నారు. ఎక్కడైనా నేను అవినీతికి పాల్పడి వుంటే నిరూపించాలని అన్నారు. ఆర్డీవోగా రాజ్యాంగంలో ఎమైతే రాసి వుందో దాన్ని తూచా తప్పకుండా పాటిస్తానన్నారు.

## 7 వాలీబాల్ టోర్నమెంట్‌లో నవనీతా విద్యార్థులు

**చిల్లకూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త :**



చిల్లకూరు మండలంలోని తూర్పు కనుపూరు పంచాయితీలోని దురివారిపాలెంలో ఉన్న నవనీతా పబ్లిక్ స్కూల్‌లో విద్యార్థులు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర స్థాయిలో జరుగు సెంట్రల్ బోర్డు సిలబస్ ఎడుకేషన్‌లో ఉన్న 198 స్కూల్స్ గేమ్స్ టోర్నమెంట్ ఈ నెల 14 నుంచి 16వ తేదీ వరకు హైద్రబాద్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమ స్కూల్ విద్యార్థులు మంచి ప్రతిభ కనబరచాల్సిందిగా సుబ్బారావు విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్యామ్, అడ్మిన్ హెడ్ సుమంత్ రెడ్డిలు పాల్గొన్నారు.

## నాలుగు సవర్ల బంగారు సరుడు చోరీ

**నాయుడుపేట, అక్టోబర్ 13 ప్రభాతవార్త**నాయుడుపేట పట్టణం అరునమగంనగర్‌లో సినీ ఫక్కీలో నాలుగు సవర్ల బంగారు సరుడు చోరీకి గురైంది. ఆర్ముగం నగర్‌లో నివాసం ఉంటున్న విష్ణుప్రియ చిట్టమూరు మండలం రాగవారిపాలెం పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తోంది. ఈ క్రమంలో ఎప్పటిలాగే పాఠశాలల నుంచి నాయుడుపేట బస్టాండ్‌లో దిగి ఇంటికి నడుచుకుంటూ వస్తున్నది. ఈ నేపథ్యంలో ఆర్ముగం నగర్ వీధిలోకి ప్రవేశించగానే గుర్తుతెలియని యువకుడు మోటార్‌బైక్‌పై వెనుక నుంచి వచ్చి విష్ణుప్రియ మెడలో నుంచి నాలుగు సవర్ల బంగారు సరుడు లాక్కొని వెళ్లాడు. బాధితురాలు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

## చంద్రబాబును తక్షణమే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చేరానచలి



– నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం

**నాయుడుపేట, అక్టోబర్ 13 ప్రభాతవార్త**మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును తక్షణమే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చేర్చి వైద్యం అందించాలని సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు. నాయుడుపేట పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. క్రమశిక్షణ, నిబద్ధత కలిగిన చంద్రబాబుకు జైల్లో సౌకర్యాలు కల్పించకపోవడం బాధాకరమన్నారు. కేంద్ర హోంశాఖమంత్రి అమిత్‌షాను లోకేష్‌బాబు కలవడంపై వైసీపీ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శలు చేయడం సబబు కాదన్నారు. కక్ష సాధింపుతో ప్రతిపక్ష నాయకులను ఇబ్బందులు పెట్టే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లాంటి వ్యకినత ప్రపంచంలోనే ఏ రాష్ట్రంలోనూ లేదని అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టును, వేధింపులను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. టిడిపి నాయకులు కృష్ణారెడ్డి, కృష్ణయ్య, సుధీర్‌రెడ్డి, విజయకుమార్ నాయుడు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు వేలూరు మురళీకృష్ణారెడ్డి, దార్ల రాజేంద్ర, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అందిన కాడికి దోచుకోవడమే వైకాపా లక్ష్యం..తెదేపా



**శ్రీకాళహస్తి, అక్టోబర్ 13 ప్రభాతవార్త** : అందినకాడికి దోచుకోవడమే ఏకైక లక్ష్యంగా పెట్టుకున్న అధికార వైసిపికి చెందిన నాయకుల భూ దాహానికి బలవుతున్న శ్రీకాళహస్తి మండలానికి చెందిన అల్లిమడుగు చెరువుకు అత్తకొడుకు ఎవరో చెప్పాలని తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ నాయకులు రెవెన్యూ యంత్రాంగాన్ని ప్రశ్నించారు. శ్రీకాళహస్తీశ్వరస్వామి దూపదీప నైవేద్యాలకు ఉపయోగపడేలా గతంలో శ్రీకాళహస్తిని పరిపాలించిన రాజులు కేటాయించిన శ్రీకాళహస్తి పట్టణానికి దక్షిణ భాగాన ఉనన 22వేల ఎకరాల విస్తీర్ణం కలిగిన కైలాసగిరి ప్రాంతాన్ని కబ్జాదారులు కబళిస్తుంటే చోద్యం చూస్తున్న శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం యొక్క అధికారులు తీరు పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. కబ్జాకు గురైన శ్రీకాళహస్తీశ్వరస్వామివారికి చెందిన భూములను గుర్తించి వాటిని తిరిగి స్వాధీనం చేసుకోవడానికి తగిన చర్యలుతీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మిన్నల్‌రవి, సుబ్బయ్య, ఖాదర్‌బాషా, ఉమేష్‌రావు, మునిరాజయాదవ్, భాస్కర్, మణి, వంశీకృష్ణతదితరులు పాల్గొన్నారు.

## ఎపిటిఎఫ్ నూతన కార్యవర్గం



శ్రీకాళహస్తి, అక్టోబర్ 13 ప్రభాతవార్త

ఎపిటిఎఫ్ శ్రీకాళహస్తి పట్టణ కార్యవర్గం ఎన్నికలను శుక్రవారం పట్టణంలోని బాబుఅగ్రహారం ఉన్నత పాఠశాలో ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి.మురళీకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.బాలసుబ్రమ ణ్యంల ఆధ్వర్యంలో జరిగిన ఎన్ని కల్లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా బి.సురేష్ బాబు, ప్రధాన కార్యదర్శిగా పిడి.చంద్రశేఖర్, గౌరవాధ్యక్షులుగా బి.హేమ కుమార్, ఉపాధ్యక్షులుగా కె.ఈ.ప్రశాంతి, ఆర్.గోపాల్, వి.హమీద్, కార్యదర్శు లుగా బి.కరుణ ప్రసాద్, ప్రసాద్‌బాబు, క్రాంతికుమార్, జిల్లా కార్యదర్శులుగా ఎ.వెంకటేశ్వ రరెడ్డి, ఎం.దాము, ఎస్.శ్రీనివాసులు, కె.వెంకటాద్రి, అక్తర్‌ఆలీ ఖాన్, డి.కుమార్, ఎస్.నౌజియా, ఎ.ఆషిక్‌హే, లావణ్య, సి.దిలీప్,, మస్తాన్‌లనుఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మైనార్టీ కన్వీనర్‌గా నజీర్‌ఖాన్‌లను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గానికి పలువురు అభినందనలు తెలిపారు.

## పేద మహిళలకు ప్రత్యక్ష దైవం జగనన్న : పవిత్రమ్మ



శ్రీకాళహస్తి రూరల్, అక్టోబర్ 13 ప్రభాతవార్త

పేద మహిళలకు ప్రత్యక్ష దైవం జగనన్న అని శ్రీకాళహస్తి నియోజకవర్గ వైకాపా నాయకురాలు బియ్యపు పవిత్రారెడ్డి అన్నారు. శుక్రవారం పోలి సచివా లయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలు మండల అభివృద్ధి అధికారి రఫీ ఖాన్ పర్యవేక్షణలో నిర్వహించగా ముఖ్యఅతిధిగా పవిత్రమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరైన మహిళలనుద్దేశించి మాట్లాడుతూ పేద మహిళల పాలిట ప్రత్యక్ష దైవం జగనన్న అన్నారు. జగనన్న వచ్చిన తరువాత అన్ని పథకాలు మహిళల పేరుతోనే అందించామన్నారు. ఈ కార్యక్రమాల్లోమండల అధ్యక్షుడు వయ్యాల కృష్ణారెడ్డి, జెసిఎస్ కన్వీనర్ నాగూర్‌రెడ్డి, జయప్రకాష్‌నాయుడు, పోలి గుణ, కోటేశ్వరరావు, చెంచయ్యనాయుడు వయ్యాల మనోహర్‌రెడ్డి, సురేంద్రయాదవ్, శ్రీనివాసులు ముద్దమూడి రవి, మనోహర్, రేపల్లి మల్లి, స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసులురెడ్డి, వెంకటరత్నంయాదవ్, చలపతి, వెంకటాద్రి, సుధాకర్, చిన్న సునీల్, హనుమంత్, గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జైల్లో నిర్బంధిస్తే జనం భయపడిపోతారా?



**ఏర్పేడు (శ్రీకాళహస్తి, రూరల్)అక్టోబర్ 13 ప్రభాతవార్త** : శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం పంగూరు పంచాయతీ బిసి కాలనీలో 'బాబుతోమేము సైతం' రచ్చబండ కార్యక్రమాలు రాష్ట్ర కార్యదర్శి క్లస్టర్ ఇన్‌చార్జి రెడ్డివారి గురువారెడ్డి సారథ్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం ప్రతిపక్షాలను జైళ్ళలో పెట్టి పబ్బం గడుపుకుంటున్నారని వివరించారు. కార్యక్రమాల్లో మాజీ సర్పంచ్ బట్టా కృష్ణయాదవ్ పార్టీ సీనియర్ నాయకులు డి.శేషం నాయుడు, రమేష్‌నాయుడు, భాస్కర్‌రెడ్డి, వెంకటయ్య, బాలయ్యనాయుడు యానాది నాయుడు గజేంద్రనాయుడు సుబ్బరామయ్య, రామచంద్రయ్య, మునెయ్య, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి తిరుపతి జిల్లానూతన ఉపాధ్యక్షులుగాగోపాల్



**శ్రీకాళహస్తి, అక్టోబర్ 13 ప్రభాతవార్త** : భారతీయ జనతాపార్టీ తిరుపతి జిల్లా నూతన ఉపాధ్యక్షులుగా శ్రీకాళహస్తి నియోజవకర్గం నుంచి కొండేటి గోపాల్ నియమితులయ్యారు. ఈసందర్బంగా గోపాల్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అవకాశం కల్పించిన తన రాజకీయ గురువు ఆత్మీయులు, రాష్ట్ర కార్యదర్శి మరియు నియోజవర్గ కన్వీనర్ కోలా.ఆనంద కుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్బంగా గోపాల్‌ను పలువురు అభినందించారు.

## 15 నుంచి దేవి శర్రన్నవరాత్రి మహోత్సవాలు



**తిరుపతి టౌన్, అక్టోబర్ 13 ప్రభాతవార్త** : తిరుపతిలోని కొత్త వీధిలోని శ్రీ కన్యక పరమేశ్వరి దేవస్థానం ఆలయంలో ఈ నెల 15 నుంచి 23వ తేదీ వరకు శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి శరన్నవరాత్రి మహోత్స వాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ పాలక మండలి సభ్యులు దిండుకుర్తి నరసింహులు, పామిడి సత్యనారాయణ, మహేష్, శ్రీధర్, లక్ష్మణ్, శ్రీరాములు, రామ్మూర్తి, సురేష్, సుబ్బారావు తదితరులు పిలుపునిచ్చారు. అలాగే భక్తులకు బాసర కంకణాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు, తీర్థప్రసాదాలను స్వీకరించి భక్తులు, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## మోటారుసైకిల్‌ని ఢీకొన్న గుర్తు తెలియని వాహనం..!

–భార్యభర్తలకు తీవ్రగాయాలు–భర్త పరిస్థితి వషమం

**నారాయణవనం, అక్టోబర్ 13 ప్రభాతవార్త** : పుత్తూరు–చెన్నై జాతీయ రహదారిలోని నారాయణవనం మండలకేంద్రం స్థానిక సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాల సమీపంలోని జీవమాను చెట్టు వద్ద శుక్రవారం రాత్రి 7గంటల ప్రాంతంలో ఓ మోటారుసైకిల్‌ని గుర్తు తెలియని వాహనం ఢీకొన్నది. ఈ ప్రమాదంలో మండలంలోని వెత్తలతడుకు గ్రామానికి చెందిన భార్యభర్తలకు ఇద్దరికి తీవ్ర గాయాలు ఏర్పడినది. వీరిలో ఒక వ్యక్తి పరిస్థితి విషమంగా వున్నది. వెత్తలతడుకు గ్రామానికి చెందిన పుత్తూరు భూపతి, అతని భార్య పుత్తూరు మునిలక్ష్మీలు పుత్తూరులో పని ముగించుకొని మోటారుసైకిల్‌లో ఇంటింకి వచ్చే సమయంలో స్థానిక జీవమాను వద్దకు రాగానే గుర్తు తెలియని వాహనం వెనుక వైపు నుంచి ఢీకొన్నది. ఈ ప్రమాదంలో భూపతి ఎడమ చెయ్యి, ఒక కాలు నుజ్జు అయ్యింది. ఇతని పరిస్థితి విషమంగా వున్నది. భూపతి భార్య మునిలక్ష్మీ కాలు ఇరిగింది. వెంటనే వీరిని పుత్తూరు ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రథమ చికిత్స నిర్వహించిన తర్వాత తిరుపతి రుయాకు తరలించారు. ఢీకొన్న వాహనాన్ని కనిపెట్టే పనిలో స్థానిక ఎస్‌ఐ పరమేష్‌నాయక్, సిబ్బంది వున్నారు.

## టేబుల్ టెన్నిస్‌పోటీల్లో ముచ్చివోలు విద్యార్థుల ప్రతిభ



**శ్రీకాళహస్తి, అక్టోబర్ 13 ప్రభాతవార్త** : ఈనెల 12వ తేదీన పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన అండర్–14, అండర్–17 టేబుల్‌టెన్నిస్ సెలక్షన్స్‌లో రాష్ట్ర స్థాయి పోటీలకు ముచ్చివోలు పాఠశాల నుంచి నలుగురు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు రమేష్‌బాబు తెలిపారు. వీరిలో కె.కౌషిక్(10వతరగతి), జి.జలజ(10వ తరగతి), వి.దీప్తి మేఘన (8వ తరగతి), బి.రాజేష్(9వ తరగతి)లు ఎంపికయ్యారు. కార్యక్రమంలో పిఈటి కిరణ్, మరియు ఇతర ఉపాధ్యాయులు చిరంజీవి, నరసింహులు, దావూద్, శర్మ, వినోద్, లలిత, నాగరాజు, చంద్ర తదితరులు అభినందించారు.

## అంబేద్కర్ విగ్రహం పనులను పర్యవేక్షించిన కమిటీ



**తిరుపతి (మహిళావర్సిటీ), అక్టోబర్ 13 ప్రభాతవార్త** : విజయవాడ నడిబొడ్డున ప్రభుత్వం నిర్మిస్తున్న 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని విగ్రహ కమిటీ చైర్మన్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ నాగార్జున, ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ ప్రాంగణాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్నటువంటి పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో గండికోట రాజేంద్ర కుమార్, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విజయాలకు నెలవు విజయదశమి



**రేణిగుంట, అక్టోబరు 13 ప్రభాతవార్త:** శుభాలకు కొలువు, విజయాలకు నెలవు విజయదశమి పండుగ అని రేణిగుంట శ్రీ చైతన్య పాఠశాల ప్రధానాచార్యులు హంసవేణి అన్నారు. రేణిగుంట శ్రీచైతన్య పాఠశాలలో ముందస్తు దసరా వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అధ్యాపకులు, విద్యా సంస్థ యాజమాన్యం విద్యార్థులకు భారతీయ పండుగల గొప్పదనాన్ని వివరించారు. వేడుకల్లో పాఠశాల ఏజీఎం సురేష్, పాఠశాల ప్రిన్సిపాల్ హంసవేణి, డీన్ నాగేశ్వరరావు, బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్డి నిర్మాణానికి విరాళం



**రేణిగుంట, అక్టోబరు 13 ప్రభాతవార్త:** రేణిగుంట మండలం గొల్లపల్లి మండల ప్రజా పరిషత్ ప్రైమరీ స్కూలులో మరుగుదొడ్డి నిర్మాణానికి కృష్ణాపురం పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పదవీ విరమణ చేసిన కేశవయ్య, ఇందిరానగర్ మండల ప్రజా పరిషత్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుని దేవసేన ఇచ్చిన నిధులతో నిర్మించిన మరుగుదొడ్డిని శుక్రవారం ప్రారంభించారు. నిర్మాణానికి 15 వేలు అందజేశారు. ఎంఈవోలు ఇందిరా దేవి, రంగనాథయ్య ఇద్దరు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులు దాడికి పాల్పడ్డారన్నది అవాస్తవం!



నగరి, అక్టోబరు 13 ప్రభాతవార్త:

వైసీపీ నాయకులు తన కారుపై దాడి చేశారంటూ టీడీపీ ఇన్‌చార్జి గాఇ భానుప్రకాష్ చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని వైసీపీ నాయకులు స్పష్టం చేశారు. తాము జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ నిర్వహణ నిమిత్తం ఆస్పత్రి వద్ద ఉన్నామే కాని గొడవలు చేయాలన్న ఆలోచన తమకు లేదన్నారు. దాడి చేయదలచుకుంటే మంత్రిని నీచంగా మాట్లాడిన మరుదినమే చేసేవారమని మంత్రి అలాంటివి వద్దని వారించారు కనుగే తాము గొడవల జోలికి వెళ్లలేదన్నారు. ప్రస్తుతం కుల, మతాలకే కాదు రాజకీయాలకు అతీతంగా పాలన జరుగుతోందన్నారు. దాడి జరిగిందన్న అభూత కల్పనతో టీడీపీ నాయకులు ర్యాలీ నిర్వహిస్తూ వైసీపీకి చెందిన నాయకుల షాపులపై రాళ్లు రువ్వి దాడికి పాల్పడ్డారని వైసీపీ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. దాడికి పాల్పడిన సంఘటనకు సంబంధిత ఆధారాలు తమ వద్ద ఉన్నాయనఇ దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీలు, మున్సిపల్‌వైస్ చైర్మన్‌లు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఉద్యోగ అవకాశాలను యువత అందుపుచ్చుకోవాలి

**సత్యవేడు, అక్టోబర్ 13 ప్రభాతవార్త** : అపారమైన ఉద్యోగ అవకాశాలను యువత అందుపుచ్చుకోవాలని వైకాపా మండల కన్వీనర్ సుశీల్ కుమార్‌రెడ్డి కోరారు. శుక్రువారం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జిల్లా నైపుణ్యా భివృద్ధి అధికారి శ్యాంమోహన్ ఆధ్వర్యంలో ఉద్యోగమేళ జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా స్కిల్ హబ్ కోఆర్డినేటర్ చక్రవర్తి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్‌లు పాల్గొన్నారు. నిరుద్యోగులైన యువతకు ఉద్యోగకల్పన చేకూర్చుటకు ప్రభుత్వం తరచుగా ఉద్యోగ మేళాలను నిర్వహిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అసిస్టెంట్ మేనేజర్ మురళి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఉషాదేవి, అధ్యాపకబృందం పాల్గొన్నారు.

## ఈయేడాది అటవీ అభివృద్ధి సంస్థకు 50కోట్లు ఆదాయం



**సత్యవేడు, అక్టోబర్ 13, ప్రభాతవార్త** : తిరుపతి జిల్లా అటవీ అభివృద్ధి సంస్థకు ఈయేడాది రూ॥ 50 కోట్లు ఆదాయం వచ్చినట్లు స్థానిక అటవీ అభివృద్ధి సంస్థ డివిజనల్ మేనేజర్ బ్రహ్మయ్య తెలిపారు. శుక్రువారం కార్యలయంలో సంస్థ కార్యకలాపాలను వివరించేందుకు పాత్రికేయుల సమా వేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 37 ప్రాంతాల్లో చేపట్టిన ప్లాంటేషన్‌కు సంబంధించి 11000 హెక్టార్లలో సాగుచేస్తున్న యాకలిప్టస్ చెట్లను కట్‌చేస్తే 84 మెట్రిక్ టన్నుల వరకు కలప రావచ్చని అంచనా వేయడం జరిగిందన్నారు. వీటికి టెండర్‌లను దక్కించుకున్న గుత్తేదారులు ఆయా పరిశ్రమలకు తరలించడానికి పర్మిట్లు జారీ చేశామన్నారు. ప్రస్తుతం ఒక టన్ను యూకలిప్టస్ కలప రూ॥ 6500లు పలుకుతుందన్నారు. 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సత్యవేడు అటవీఅభివృద్ధి సంస్థ లాభాలబాటలో ఉందని ఆయన తెలిపారు.

## పశ్చాత్తాపం ఎంతో అవసరం : హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్



**శ్రీకాళహస్తి, అక్టోబర్ 13 ప్రభాతవార్త** : మనిషి తప్పు చేయటం సహజం. కానీ పశ్చాత్తాపం ఎంతో అవసరం అని హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్ అన్నారు. శుక్రవారం జామియామసీదులో ప్రత్యేక ప్రార్థనల సందర్భంగా దివ్యఖుర్ ఆన్‌లోని పలు అంశాలను వివరిస్తూ నేడు పాలస్తీనాలో ముస్లింలపై జరుగుతున్న దాడులను ప్రశాంతం చేయాలని అల్లాహ్‌ను ప్రార్థించారు. నేడు మనం మన ఆలోచనలు దివ్యఖుర్ ఆన్‌లోని ఆదేశాలను అమలు చేయలేక పోతున్నామన్నారు. మనిషి తప్పులు చేయటం సాధారణమే అని కానీ తాము చేసినతప్పులను సరిదిద్దుకోవాలని పశ్చాత్తాపంతో అల్లాహ్‌ను శరణ కోరాలని సూచించారు. మనం ఇరుగు పోరుగు పట్ల సానుభూతితో వ్యవహరిం చాలన్నారు. మనిషి పుట్టుకకు సంబంధించి ఆతని జీవిత రహస్యం గురించి దివ్యఖుర్‌ఆన్‌లో పేర్కొనబడింది. కానీ ఆ దిశగా మనం అడుగులు వేయటం లేదు. దివ్యఖుర్ ఆన్‌తో మనం సంబంధాలు తెంచుకుంటూ దయాళువు దయకు దూరమౌతున్నామని ఈ ప్రమాదాన్ని ప్రతి ఒక్కరు గుర్తించి దివ్యఖుర్‌ఆన్ పఠనం, నేర్పటాన్ని నేర్చుకోవాలని పిలుపు నిచ్చారు. శ్రీకాళహస్తిలో కలకత్తాకు చెందిన గురువు అతాఉల్లా సారథ్యంలో శిక్షణ ఇవ్వబడుతుందనిప్రతిఒక్కరు దివ్యఖుర్‌ఆన్‌తో సంబంధాలను పెంచుకొని నేర్చుకోవాలని పిలుపు నిచ్చారు.

## వేయిటింగ్ రూంలో పాము కలకలం



**శ్రీకాళహస్తి, అక్టోబర్ 13 ప్రభాతవార్త** : శ్రీకాళహస్తీశ్వరాలయంలోని అతిధులు నిరీక్షించుగదిలో ఓ తాచుపాము కలకలం రేపింది. నిత్యం ఏసితో కూల్ కూల్‌గా ఉండే వేయిటింగ్ గదిలో అతిధులు నిరీక్షిస్తుంటారు. శుక్రవారం ఉద యం హఠాత్తుగా ఓ పాము కనబడటంతో అక్కడున్న వారికి ముచ్చెమటలు పట్టాయి. సోఫాల వెనుక నక్కిన పాము అక్కడ స్వీపర్లు చెత్త తొలగింపుకు ప్రయత్నించటంతో పాముల జర జర పాకింది. దాంతో పరుగులు తీసారు. మనుషుల్ని చూసిన పాము తనప్రాణరక్షణకోసంపరుగులుతీసింది. దాంతోఆగదిలోఉన్నవారుహమయ్యా! అంటూ ఊపిరి తీసుకున్నారు.

## ద స్కూల్‌లో విజయదశమి సంబరాలు



**శ్రీకాళహస్తి, అక్టోబర్ 12 ప్రభాతవార్త** : పట్టణంలోని ద స్కూల్‌లో ముందస్తుగా విజయదశమి సంబరాలను నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా కరస్పాండెంట్ జనార్ధన్‌రావు జె.పవార్ మాట్లాడుతూ చెడుపై మంచి విజయం సాదించిన రోజుగా అందరు విజయదశమి జరుపుకుంటున్నామని వివరించారు. పండుగల ప్రాముఖ్యతను ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని, దశసరా మహోత్స వాల్లో పట్టణంలోని అమ్మవార్లు ఒక్కొక్కరోజు అమ్మవారి అలంకరణతో భక్తులకు దర్శనం ఇస్తారని దీనికి కూడా ఓ ప్రత్యేక కథనాలు ఉన్నాయని వివరించారు. కిండర్‌గార్డెన్ విద్యార్థులచే ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు, పూజా కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.విశాల, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 13 ప్రభాతవార్త** : నేడు రెండోశనివారం సందర్భంగా ఉదయం 8ః30గం. నుంచి మద్యాహ్నం 2ః00గంటల వరకు 33/11కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ల నందు 11 కెవి లైన్లనందు నెలవారీ మరమ్మత్తుల నిర్వహణ నిమిత్తం శ్రీకాళహస్తి టౌన్, రూరల్, తొట్టంబేడు, బుచ్చినాయుడుకండ్రిగ, ఏర్పేడు మరియు కెవిబిపురం మండలాల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు సహకరించాలని తిరుపతి రూరల్ ఈఈ వాసురెడ్డి, డిఈఈ సతీష్‌బాబులు తెలిపారు.

## నేటి నుంచి పాఠశాలలకు దసరా సెలవులు

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 13 ప్రభాతవార్త** : అందరు ప్రైవేటు యాజమాన్య ప్రధనోపాధ్యాయులకు, కరస్పాండెంట్‌లకు దసరా సెలవులు ఈనెల 14వ తేదీ నుంచి 24 వరకు తెలిసిందే, సెలవు దినాల్లో అన్ని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు నిర్వహించరాదని అలా నిర్వహిస్తే చట్టపరమైన శాఖ చర్యలు తీసుకుంటామని మండల విద్యాశాఖాధికారులు భువనేశ్వరి, బాలయ్యలు ఓ ప్రకటనలో తెలిపారు.

## ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ సంక్షేమం



**తొట్టంబేడు, అక్టోబర్ 13 ప్రభాతవార్త** : ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ సంక్షేమం అని పలువురు వైద్యాధికారులు, మండల సిబ్బంది తెలిపారు. జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని చియ్య వరంలో సచివాలయ పరిధిలో జరిగిన ఆరోగ్య సురక్షలో కంటి వెలుగు పథకం కింద అద్దాలు ఉచితంగా అందించారు. ప్రముఖ వైద్యులచే పరీక్షలు చేయించి అవసరమైన మందులను పంపిణీచేశారు. కార్యక్రమంలో వైద్యాధి కారులు ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## కాళికాపురంలో జగనన్న సురక్ష కార్యక్రమం



**విజయపురం, అక్టోబరు 13 ప్రభాతవార్త:** మండలంలోని కాళికాపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శుక్రవారం నర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో చంద్రమౌళి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్యం అందించాలని ప్రభుత్వం ప్రతి గ్రామానికి వచ్చి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తుందన్నారు. అనంతరం బీపీ చెక్ చేసుకున్నారు. పౌష్టికాహార ప్రదర్శన నిర్వహించారు. పోషకాహార ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకట్రాయులు, సీడీపీవో కృష్ణవేణి, వైద్యాధికారులు సోమశేఖర్, విష్ణుప్రియ, ఈవోపీఆర్‌డీ బాబు, సర్పంచ్ సెల్వి, నాయకులు పాండ్యన్, రమేష్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## గాలి భానుప్రకాష్‌పై దాడి అమానుషం

**విజయపురం, అక్టోబరు 13 ప్రభాతవార్త:** నగరిలో శుక్రవారం నగరి టీడీపీ ఇన్‌చార్జి గాలి భానుప్రకాష్‌పై వైసీపీ దాడి చేయడం అమానుషమని టీడీపీ నాయకులు విమర్శించారు. ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక నీతి మాలిన పనులు చేస్తున్నారని, ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. దాడి చేసినవారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ బీసీ అధికార ప్రతినిధి చుక్కా ధనంజయయాదవ్, చిత్తూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి బాలసుబ్రహ్మణ్యంరాజు, మండల టీడీపీ అధ్యక్షుడు రమేష్‌రాజు, ప్రధాన కార్యదర్శి బాబుయాదవ్, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు గుణ భూషణమ్మ, నాయకులు దశరథరాజు, దాము, బాషా, గుణశేఖర్‌రెడ్డి, ఉదయ్‌కుమార్‌రెడ్డి, ముని భాస్కర్‌రాజు, శివలింగం, శరత్, మురళి, రవిరాజు తదితరులు పాల్గొన్నారు .

## రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు విద్యార్థులు ఎంపిక

**విజయపురం, అక్టోబరు 13 ప్రభాతవార్త:** మండలంలోని పన్నూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు జానకిరామరెడ్డి తెలిపారు. గురువారం జరిగిన అండర్ 14 విభాగంలో జనని, అండర్ 17లో ప్రసాద్ ఎన్నికైన విద్యార్థులను పీడీ గుర్రప్పను శుక్రవారం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

## పద్మావతీ అమ్మవారికి ఘనంగా ఊంజల్‌సేవ



**నారాయణవనం, అక్టోబర్ 13 ప్రభాతవార్త** : నారాయణవనంలోని కల్యాణ వెంకటేశ్వరుని ఆలయంలో శుక్రవారం భక్తుల సందడి అధికమైంది. అంతకు ముందు అమ్మవారిని, స్వామివారిని సుప్రభాత సేవలతో సుగంధద్రవ్యాలతో అభిషేకించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. సాయంత్రం తిరుచ్చివాహనంపై అదిరోహించి ఊరేగించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని నెయ్యి దీపాలను వెలిగించారు. టిటిడి అధికారులు భక్తులకు అమ్మవారి ప్రసాదాలను అందించారు.

## నేటి నుంచి అవనాక్షమ్మ అమ్మవారి ఆలయంలో ఉత్సవాలు



**నారాయణవనం, అక్టోబర్ 13 ప్రభాతవార్త** : మండలంలోని సముదాయం గ్రామంలో వెలసిన టిటిడి అనుబంధ ఆలయం అవనాక్షమ్మ అమ్మవారి ఆలయంలో శనివారం నుంచి దేవి నవరాత్రి ఉత్సవాలు జరుగుతుందని ఆలయ పర్యవేక్షకులు నాగరాజు తెలిపారు. ఈ ఉత్సవాలు పదిరోజుల పాటు జరుగుతుందన్నారు. 14వ తేది శనివారం సాయంత్రం అంకురార్పణ, 15వతేది ఆదివారం శ్రీబాలత్రిపురసుందరి అలంకరణ, 16న పార్వతీదేవి అలంకరణ, 17న అన్నపూర్ణదేవి, 18న కామాహీ అమ్మవారు, 19న కరుమారిమ్మ, 20న మీనాక్షి అమ్మవారి అలంకరణ, 21న ధనలక్ష్మీ, 22న సరస్వతీదేవి, 23వ తేది సోమవారం చందనం అలంకరణ, మహిషాసుర మర్ధిని అలంకరణతో అమ్మవారు దర్శనం ఇస్తారన్నారు.

## అంబరాన్ని అంటిన దసరా సంబరాలు

నారాయణవన ం, అక్టోబర్ 13 ప్రభాతవార్త :

పరమేశ్వరమంగళంలోని శ్రీ చైతన్య స్కూల్–2లో శుక్రవారం ముందస్తుగా దసరా పండుగ వేడుకను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలను నర్విహించి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కె సుధ మాట్లాడుతూ జగన్మాత దుర్గాదేవి మహిషాసుర మర్ధిని అనే రాక్షసున్ని చంపడానికి తొమ్మిదిరోజులు యుద్ధం చేసి అతనిని వధించడం జరుగుతుందన్నారు. ఇదే సమయంలో రాముడు రావణాసురున్ని కూడా సంహరించడం వల్ల 10వ రోజు విజయదశమిగా జరుపుకుంటామ న్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఎజిఎం సురేష్, అకాడమిక్ కో ఆర్డినేటర్ బాలాజీ, డీన్ సంపత్, సి బ్యాచ్ ఇంచార్జీ వినోద్, ప్రైమరీ ఇంచార్జీ సౌమ్య, ప్రీ ప్రైమరీ ఇంచార్జీ నాగేష్, ఉపాధ్యాయులు అందరు పాల్గొన్నారు.

## ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష



**చంద్రగిరి, అక్టోబర్ 13 ప్రభాతవార్త:** ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిపి మావిళిరెడ్డిగారి హేమేంద్రకుమార్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని మిట్టపాళ్యం గ్రామ సచివాలయంలో శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రజలందరూ వైద్య పరీక్షలు చేసుకోవాలని కోరారు. తద్వారా ఏవైనా ధీర్ఘకాలిక జబ్బులు ఉన్నట్లయితే ముందుగానే గుర్తించి మందులతో లేదా శస్త్రచికిత్సల ద్వారా నయం చేసుకోవచ్చన్నారు. ధాన్యాలలో పోషక విలువలు అధికంగా వుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి, తహశీల్దార్ శిరీషా, యంపిడిఓ రమేష్‌బాబు, ఎంఈఓ శ్రీవరం లలితకుమారి, రామిరెడ్డిపల్లి సర్పంచ్ కొటాల చంద్రశేఖర్ రెడ్డి, కొటాల పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి.శివాజీ ప్రయాగ్, డాక్టర్ మంజులవాణి కిరణ్, పంచాయతీ కార్యదర్శి నాగమణి, విఆర్ఓ విష్ణువర్ధన్, ఉప సర్పంచ్ వేణుగోపాల్ రెడ్డి, పసల నాగరాజు, మాజీ సర్పంచ్ బాలబ్రమణ్యం, ఎంపిహెచ్ఈఓ సి.ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్చి నిర్మాణ పనులకు వితరణ



**పుత్తూరురూరల్, అక్టోబరు 13 ప్రభాతవార్త:** పుత్తూరు పట్టణంలో వెలసిన గ్రామదేవత ఆరేటమ్మ ఆలయ సమీపంలో ఆర్చి నిర్మాణ పనులు చేపడుతున్నారు. ఈ సందర్భంగా పుత్తూరు పట్టణం బీడీ కాలనీకి చెందిన వి.వెంకటేష్, వి.సుగుణ దంపతులు కుమారుడు వి.కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో పెయింటింగ్ పనుల కోసం 40 వేల రూపాయలు వితరణగా అందించారు. ఆలయ చైర్మన్ మనోహర్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులకు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.

## వైభవంగా దసరా సంబరాలు



**పుత్తూరురూరల్, అక్టోబరు 13 ప్రభాతవార్త:** పుత్తూరు పట్టణంలో శ్రీ చైతన్య పాఠశాలలో దసరా సంబరాలు వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు దుర్గాదేవి, 9 అవతరాలు, బాల త్రిపుర సుందరి, గాయత్రీదేవి, మహిషాసుర మర్ధని, రాజేశ్వరి దేవి, ఇలా వేషధారణ ధరించి పాఠశాల ఆవరణాన్ని దేవాలయంలో అలంకరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శరవణ, ప్రైమరీ ఇన్‌చార్జి ఎం.జ్యోతి, ఏ.జ్యోతి, హైస్కూల్ డీన్ మోహన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## అపుస్మా నాయకులకు ఘన సన్మానం



**తిరుపతి (క్రీడా), అక్టోబర్ 13 ప్రభాతవార్త** : ఎడ్యుకేషనల్ వరల్డ్ గ్రాండ్ జ్యూరీ అవార్డు 2023కు ఎంపికైన ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ నేతలు రాయలసీమ జోన్ అధ్యక్షులు డాక్టర్ నగరిమడుగు విశ్వనాథరెడ్డి, తిరుపతి నగర అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి, నగర ఉపాధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, భాస్కర్ రాజులను స్థానిక తిరుపతి వరదరాజ నగర్‌లోని విశ్వం టాలెంట్ స్కూల్ నందు విద్యార్థి యువజన ప్రజాసంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంకల్ప సేవా సమితి అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది నారపరెడ్డి రాజా రెడ్డి మాట్లాడుతూ ప్రైమరి సెకండరి విద్యను అందించడంతో బాటు 25 ఏళ్లుగా అపుస్మా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోసించదగ్గ విషయమన్నారు. అలాగే కరోనా సహాయ నిధికి 50 లక్షలు ముఖ్యమంత్రికి అందించడం గర్వకారణమని, పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడంతో బాటు రక్తదాన శిభిరాలు నిర్వహించడం గుర్తించి జ్యూరీ అవార్డు ఇవ్వడం సంతోసించదగ్గ విషయమని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఆధార్ ఫౌండేషన్ అధ్యక్షులు షేక్ మహమ్మద్ రఫీ, సంకల్ప సేవా సమితి నాయకులు కేవీ రత్నం, సమతా సైనిక్ దళ్ జిల్లా కార్యదర్శి గండికోట సుబ్రమణ్యం, నగర కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్ఎస్ఎఫ్ స్టేట్ ఆర్గనైజింగ్‌చే పాదయాత్ర

**తిరుపతి (క్రీడా), అక్టోబర్ 13 ప్రభాతవార్త** : శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం గ్రంథాలయం నుండి యూనివర్సిటీలో ఉన్న శ్రీ వెంకటేశ్వర దేవస్థానం వరకు టిఎన్ఎస్ఎఫ్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్కె నాయుడు ఆధ్వర్యంలో వందలాది మంది విద్యార్థులు పాదయాత్రగా పాల్గొనడం జరిగింది. విద్యార్థి నాయకుడు ఆర్కె నాయుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎక్కడ చూసినా అరాచకాలు దోపిళ్ళు మానభంగాలు వంటివి పెరగడంతో ఆంధ్రరాష్ట్రంలో అప్రజాస్వామిక విధానాలతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి తెలుగు యువత ఉపాధ్యక్షులు నాగేంద్రబాబు, భీష్మ, రాజు, సోమేశ్, గణేష్, రమేష్, భాను, రామాంజనేయులు, రంగన్న, లవ, పెద్దయ్య, చందుచౌదరి, భీమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా ఎమ్మెల్యేలు, మంత్రులకు రాజమండ్రిలో ప్రత్యేక జైలు

-చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని



తిరుపతిరూరల్, అక్టోబర్ 13 ప్రభాతవార్త: 2024 సార్వత్రిక ఎన్నికల అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రు లు 70శాతం మంది జైలుకు వెళ్ళకతప్పదని, వైకాపా ప్రజాప్రతినిధులకు రాజమండ్రిలో ప్రత్యేక జైలు ఏర్పాటు చేయాల్సి వస్తుందని చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యంపై ఎకచకాలు చేస్తూ, వికృత వాక్యలు చేస్తున్న వైకాపా ప్రజాప్రతినిధులకు రాష్ట్ర ప్రజలు బుద్ది చెప్పటానికి సిద్దంగా ఉన్నారన్నారు. చంద్రబాబుకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం చెర్లోపల్లి కూడలి వద్ద రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్ట్ చేసి 35రోజుల పాటు అన్యాయంగా జైల్లో పెట్టారని నాని ఆవేదన వ్యక్తం చేసారు. చంద్రబాబుకు చర్మవ్యాధి సమస్య ఉందని, వేడి నీటి స్నానం తప్పనిసరి అన్నారు. తిరుపతిరూరల్ టిడిపి అధ్యక్షుడు ఎ.ఈశ్వరరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబును అన్యాయంగా అరెస్ట్ చేయడమే కాకుండా బెయిల్ కూడా రాకుండా వ్యవస్తలను మేనేజ్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. చంద్రబాబునాయుడుకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు అలిమినేని మధు, క్రిష్ణమూర్తిరెడ్డి, బిరుదాల భాస్కర్రెడ్డి, కత్తి సుధాకర్, విప్పర్ల లోకేష్,మునికృష్ణారెడ్డి, మునిశేఖర్, మనోహర్నాయుడు, బాలచంద్రారెడ్డి, కాయం వెంకటేష్, ఉసిరిపాటి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యమే జగనన్న ధ్యేయం



-నగర మేయర్ డాక్టర్ శిరీష

తిరుపతి కార్పొరేషన్, అక్టోబర్ 13 ప్రభాతవార్త : ప్రజల ఆరోగ్యమే జగనన్న ధ్యేయమని నగర మేయర్ డాక్టర్ శిరీష పేర్కొన్నారు. శుక్రవారం నగర పాలక సంస్ద పరిధిలోని తాతానగర్, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్లో మేయర్ డాక్టర్ శిరీష పాల్గొని ప్రజలకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా అవగాహన కల్పిస్తున్నామని, ఆరోగ్య సురక్ష క్యాంప్ ద్వారా ప్రజలకు ఆరోగ్యానికి జగనన్న భరోసా ఇస్తున్నారని తెలిపారు. నగర పాలక సంస్ద పరిధిలోని అన్ని డివిజన్లో ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఈ జగనన్న ఆరోగ్య సంస్ద ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్షలో ప్రతి ఒక్కరు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు.రెవెన్యూ ఆఫీసర్ కెఎల్ వర్మ, ఆరోగ్య అధికారి డాక్టర్ యువఅన్వేష్ రెడ్డి, సూపరింటెండెంట్ రవి, డ్యూటీ డాక్టర్స్, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## మహిళలపై లైంగిక వేధింపులు,నిరోధం...

నిషేధం చట్టంను వంద శాతం అమలు చేయాలి

-జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణారెడ్డి

తిరుపతి కార్పొరేషన్, అక్టోబర్ 13 ప్రభాతవార్త : మహిళలపై లైంగిక వేధింపులు, నిరోధం నిషేదం చట్టంను ఖచ్చితంగా వంద శాతం అమలు చేసేలా చూడాలని జిల్లా కలెక్టర్ వెంకటరమణా రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోపని చేసే ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపులు నిరోధం, నిషేధం 2013 చట్టం అనే అంశం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు పని చేసే అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో మహిళలపై జరిగే లైంగిక వేధింపులు, నిరోధం, నిషేధం 2013 చట్టం గురించి అవగాహన కల్పిస్తూ ఫిర్యాదుల కమిటీ ఏర్పాటు అయ్యేలా చూడాలని తెలిపారు. పనిచేసే ప్రదేశంలో మహిళల ప్రమేయం పెరగడం వలన లైంగిక వేధింపు కేసులు కూడా క్రమంగా పెరగడం జరుగుతుందని అన్నారు. అందువల్ల ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయంలో ఫిర్యాదుల కమిటీని ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. ఇంటర్నల్ ఫిర్యాదుల కమిటీని ఏర్పాటు చేయడంతో పాటు మహిళల సమస్యలకు పరిష్కారం చూపవచ్చని వారికి మానసిక ధైర్యాన్ని ఇవ్వాల్సిన బాధ్యత మనందరి పై ఉందని తెలిపారు.అడ్వకేట్ చంద్రశేఖర్, ఐసిడిఎస్ పిడి జయలక్ష్మి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 15 నుంచి శ్రీచెంగాళమ్మ శరన్నవరాత్రులు

సూళ్లూరుపేట, అక్టోబర్ 13 ప్రభాతవార్త : సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళమాత పరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారికి ఈ నెల 15వ తేదీ నుంచి 24వ తేదీ వరకు శరన్నవరాత్రులను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు దేవస్థానం ట్రస్టుబోర్డు ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, కార్యనిర్వహణ అధికారి ఆళ్ల శ్రీనివాసరెడ్డి శుక్రవారం తెలిపారు. 15వ తేదీన శ్రీపరమేశ్వరిఅలంకారం,16న శ్రీగాయత్రి అలంకారం, 17న శ్రీఅన్నపూర్ణ అలంకారం, 18న శ్రీమహాలక్ష్మి అలంకారం, 19న శ్రీఅష్టకాళి అలంకారం, 20న శ్రీసరస్వతీ అలంకారం, 21న శ్రీబాలాత్రిపురసుందరి అలంకారం,22నశ్రీదుర్గాదేవి అలంకారం, 23న శ్రీరాజరాజేశ్వరి అలంకారం, 24న శ్రీమహిషాసురమర్దిని అలంకారంతో అమ్మణ్ణి భక్తులకు దర్శనమివ్వనుంది. శరన్నవరాత్రులు జరిగే రోజుల్లో సాయంత్రం దేవస్థానం ప్రాంగణంలో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అలాగే మహిషాసురమర్దిని అలంకారంతో శరన్నవరాత్రులు చివరిరోజున గ్రామోత్సవం ఉంటుంది. భక్తులు శరన్నవ రాత్రుల్లో అమ్మణ్ణిని దర్శించుకొని అమ్మణ్ణి కృపకు పాత్రులు కావాలని దేవస్థానం పాలకమండలి విజ్ఞప్తి చేసింది.

## ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ సెంటర్లో భద్రతా ఏర్పాట్లు పూర్తి

-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా, డిఆర్ఓ పెంచల్ కిషోర్



తిరుపతి కార్పొరేషన్, అక్టోబర్ 13 ప్రభాతవార్త : జిల్లాలో ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ సెంటర్లో భద్రతా ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని డిఆర్ఓ పెంచల్ కిషోర్ తెలిపారు. శుక్రవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లతో వర్చువల్ విధానంలో అమరావతి నుండి ఈవిఎం ఫస్ట్ లెవెల్ చెకింగ్ సెంటర్ల భద్రత ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ నుండి జిల్లా రెవెన్యూ అధికారి పెంచల్ కిషోర్, ఎలక్షన్ సూపరింటెండెంట్ సురేష్ పాల్గొన్నారు.ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ ఈ నెల 16 నుండి ఈవిఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమం నిర్వహణలో భాగంగా విధులు కేటాయించిన వారికి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని డిఆర్ఓలను ఆదేశించారు. ఈవీఎం ఫస్ట్ లెవెల్ చెకింగ్ జరుగుతున్నప్పుడు ఏఒక్కఅధికారి లేదా రాజకీయ నాయకులు వారి వెంట ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించబడవు అని వివరించారు.

## తిరుపతిలోని తెలుగు అకాడమికి మంగళం పాడేసారా

రాయలసీమ పోరాట సమితి కన్వీనర్ నవీన్ కుమార్ రెడ్డి

తిరుపతి రవాణా, అక్టోబర్ 13, ప్రభాతవార్త

తిరుపతిలోని కవులు, కళాకారులు, పౌర సమాజం, మేధావులు, తెలుగు భాషాభిమానులు మౌనం వీడాలని రాయలసీమ పోరాట సమితి కన్వీనర్ నవీన్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు సంస్కృత అకాడమీ కార్యకలాపాలను గుంటూరు నుంచి కాకుండా తిరుపతిలో కొనసాగించేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని అకాడమీ ఛైర్మన్కి తెలిసేలా స్పందించాలన్నారు. రాష్ట్ర విభజన తర్వాత తెలుగు సంస్కృత అకాడమి, తెలుగు యూనివర్సిటీని గత ప్రభుత్వాలు నిర్వీర్యం చేశామని ఏపీ సిఎం జగన్ ఆదేశాలతో తిరుపతిలో తెలుగు అకాడమీ కార్యక్రమాలను విజయవంతంగా ముందుకు తీసుకెళ్తామని అట్టహాసంగా ప్రకటించి పుణ్య కాలం పుర్తవుతున్నా ఇప్పటి వరకు కార్యరూపం దాల్చకపోవడంలోని అంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. తిరుపతి కేంద్రంగా తెలుగు సంస్కృత అకాడమీ ఏర్పాటు చేస్తున్నామని సాక్షాత్తు ముఖ్యమంత్రి ప్రకటించారు. అకాడమీ ఛైర్మన్ లక్ష్మీ పార్వతి అద్దె భవనంలో ప్రారంభించారు. మరి అధికారులు తిరుపతిలో ఎందుకు కార్యకలాపాలను కొనసాగించడం లేదో సమాదానం చెప్పాలన్నారు. తిరుపతి ఆధ్యాత్మిక నగరంగా, విద్యా కేంద్రంగా విరాజిల్లుతుంది. తెలుగు అకాడమి ఏర్పాటు చేసి సంవత్సరాల కాలం గడుస్తున్నా ఇప్పటి వరకు ఎటువంటి కార్యకలాపాలు నిర్వహించకపోవడంలోని ఆంతర్యం ఏమిటన్నారు. విద్యాశాఖ మంత్రి ఆదిమూలం సురేష్, అకాడమీ ఛైర్మన్ లక్ష్మీపార్వతి వెంటనే స్పందించి రాష్ట్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువచ్చి తిరుపతి కేంద్రంగా తెలుగుసాంస్కృతిఅకాడమీకార్యకలాపాలనుస్థానికుడిగా తెలుగు భాషాభిమానిగా డిమాండ్ చేస్తున్నారు.

## టైర్ల సంరక్షణ పక్షోత్సవాలలో మెకానికల్ ఇంచార్జిలు, స్టోర్స్ సూపర్వైజర్లతో సమీక్ష

తిరుపతి రవాణా, అక్టోబర్ 13, ప్రభాతవార్త



టైర్ల సంరక్షణ పక్షోత్సవాలలో భాగంగా శుక్రవారం తిరుపతి జిల్లా రవాణా అధికారి కార్యాలయంలో మెకానికల్ ఇంచార్జిలు, స్టోర్స్ సూపర్వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రజా రవాణా అధికారి చెంగల్ రెడ్డి టైర్ల సంరక్షణ పక్షోత్సవాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వర్క్ షాపు మేనేజరు షేక్ షమీమ్ టైర్లు మైంటెనెన్సు, బస్సు నందు మెకానికల్ లోపాలను సరిచేయుటకు సూచనలు చేసారు. అలాగే రాబోవు నవరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా కావాల్సిన యూనిట్లు, టైర్లు, స్పేర్లు అవసరమున్న డిపోలకు ఇవ్వవల్సిందిగా వర్క్స్ మేనేజర్ని కోరారు. తరువాత వర్క్స్ మేనేజర్ తిరుపతి డిపో గ్యారేజీని సందర్శించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ నరసింహులు, మెకానికల్ ఇంచార్జి, స్టోర్స్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## 15 మంది ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు

40 ఎర్రచందనం దుంగలు, రెండు కార్లు, ఒక బొలెరో లగేజి వాహనం, 2 మోటారు సైకిళ్ల స్వాధీనం

తిరుపతి కార్పొరేషన్, అక్టోబర్ 13, ప్రభాతవార్త

రేణిగుంట ఆంజనేయపురం చెక్ పోస్టు, బాకరాపేట, రైల్వే కోడూరు పరిధిల్లోని మూడు ప్రాంతాల్లో 40 ఎర్రచందనం దుంగలు, ఒక బొలెరో లగేజి వాహనం , రెండు కార్లు, రెండు మోటారు సైకిళ్లను టాస్క్ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించి 15 మంది స్మగ్లర్లును అరెస్టు చేశారు. డిఎస్పిలు మురళీధర్, చెంచుబాబు ఆధ్వర్యంలోని ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డి, కృపానందలకు చెందిన మూడూ టీమ్లు గురువారం కూంబింగ్, వాహనాల తనిఖీలు చేపట్టాయి. ఆర్ఎస్ఐ కృపానంద టీమ్ రంగంపేట నాగపట్ల సెక్షన్ భాకరాపేట రేంజిలో కూంబింగ్ చేపట్టగా, కల్యాణి డ్యామ్ వద్ద కొందరు వ్యక్తు ఎర్రచందనం దుంగలు బొలెరోలో ఎక్కిస్తున్నారు. దీంతో వారిని చుట్టుముట్టి ఐదుగురిని అరెస్టు చేశారు. అక్కడ 23 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన వారిని అరెస్టు చేసి వీరి నుంచి రెండు ద్విచక్రవాహనాలు, బొలెరో లగేజీ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. మరో కేసులో ఆర్ఎస్ఐ విష్ణువర్ధన్ కుమార్ టీమ్ ఆర్ఎస్ఐ విశ్వనాథ్తో కలిసి రేణిగుంట సమీపంలో మామండూరు సెక్షన్ ఆంజనేయపురం చెక్ పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేసారు. టాస్క్పోర్సు సిబ్బందిని చూడగానే రెండు వాహనాలు దూరంగా నిలిచారు. అందులో వ్యక్తులు పారిపోయే ప్రయత్నం చేస్తుండగా టాస్క్ పోర్సు సిబ్బంది పట్టుకున్నారు. వారి నుంచి ఐదు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. తప్పించుకునే ప్రయత్నం చేసిన వారిని అరెస్టు చేసి టాస్క్ పోర్సు పోలీసు స్టేషన్కు తరలించారు. డిఎస్పి చెంచుబాబు మాట్లాడుతూ మూడు సంఘటనల్లో మూడు టీమ్ చాకచక్యంగా వ్యవహరించిన ఎర్రచందనం దుంగలను పట్టుకోగలిగినట్లు తెలిపారు. ఎర్రచందనం దుంగలు టన్నుకు పైగా ఉన్నాయని తెలిపారు. వాహనాలతో కలిపి వాటి విలువ సుమారు రూ. కోటి ఉండవచ్చునని పేర్కొన్నారు. ఆపరేషన్లో పాల్గొన్న టీమ్లకు కర్నూలు రేంజి డిఐజి, టాస్క్పోర్సు ఇన్చార్జి సెంథిల్ కుమార్ రివార్డులు ప్రకటించినట్లు తెలిపారు.

## 29న చలో గుంటూరు సింహ గర్జన సభను విజయవంతం చేయండి

-నూర్ భాష్, దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం పిలుపు

తిరుపతి టౌన్, అక్టోబర్ 13 ప్రభాతవార్త :



దూదేకుల రాజకీయ ప్రాతినిధ్యం కల్పన కోసం చలో గుంటూరు కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ నూరుబష్, దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు డాక్టర్ మస్తానమ్మ పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రెస్ క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ 76 స్వాతంత్ర పూర్తి చేసుకున్న దేశంలో ఇప్పటివరకు చట్టసభలు దూదేకుల వర్గం నుండి ఒక ఎంపి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లేరని గుర్తు చేశారు. రాష్ట్రంలో 40 శాతం ఉన్న ముస్లింలలో 20 శాతం దూదేకుల కులస్తులు 20 లక్షల పైచిలుక మంది ఉన్నారని వీరికి కేవలం ఆయ పార్టీలో జిల్లా స్థాయిలోని పదవులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. కేవలం ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుని గాలికి వదిలేస్తున్నారని అన్నారు. దూదేకులకు సామాజిక న్యాయం కోసం రాజకీయ ప్రాతినిద్యం సాధించుకునే విషయంగా తమ గలాన్ని వినిపించేందుకు ఈ నెల 29 న చలో గుంటూరు కార్యక్రమానికి పిలుపునిచ్చామని అన్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాల నుండి లక్ష మందితో నూరుబాష్, దూదేకుల ముస్లిం సింహ గర్జన ఒక లక్ష మందితో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలో దూదేకుల కులస్తులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కరీముల్లవలి, హరిఫ్, రెడ్డి భాషా, రహంతుల్ల, ఖాధర్ బాషా, యుగంధర్, బాబ్జాన్, సిద్ధయ్య, రసుల్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయనాయకత్వం విశ్వాసాన్ని కాపాడతా

-ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు దిశగా పనితీరు -పిసిసి ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు

తిరుపతి,అక్టోబర్ 13ప్రభాతవార్త:



సమాజంలో నేటికి కాంగ్రెస్ పార్టీకి చెక్కుచెదరని ఓటు బ్యాంకుగా ఉన్న బడుగు,బలహీనవర్గాల ప్రజలకు అండగా నిలబడి,రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొనే దిశగా పనితీరుసాగిస్తానని పిసిసి ప్రధాన కార్యదర్శి గౌడపేరు చిట్టిబాబు చెప్పారు. ముఖ్యంగా చిత్తూరు,తిరుపతిజిల్లాల్లో కాంగ్రెస్ ఉనికి చాటుకునే విధంగా పార్టీలో కార్యకర్తలు, నాయకులతో కలసి పనిచేస్తానన్నారు. పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తిరుపతికి చెందిన గౌడపేరుచిట్టిబాబును నియమిస్తూ ఆ పార్టీ ఎంపి, ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ ఉత్తర్వులు జారీచేశారు.గతంలో కాంగ్రెస్ పార్టీలో పలు హోదాల్లో పదవుల్లో పనిచేసిన అనుభవం, ప్రజలతో కలసి సమస్యలపై పోరాటం వంటివి తనకు అనుభవమన్నారు. తనకు పిసిసిలో ప్రధాన కార్యదర్శి పదవిని అప్పగించిన జాతీయకాంగ్రెస్పార్టీ నాయకురాలు సోనియాగాంధీ, యువనేత రాహుల్గాంధీ, జాతీయఅధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరారెడ్డి, పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, పిసిసి ఎస్సి విభాగం ఛైర్మన్ సాకే శంకర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఇది మరింత బాధ్యత పెంచిందన్నారు. ఎన్నికలు జరగనున్న కీలకసమయంలో తన పనితీరు, సామర్థ్యం మరింతగా నిరూపించుకోవాల్సి ఉందన్నారు.

## రుయా పారిశుద్ధ్య కార్మికుల సమస్యలపై...

సానుకూలంగా స్పందించిన రుయా సూపరిండెంటెండ్

తిరుపతి టౌన్, అక్టోబర్ 13 ప్రభాతవార్త :



రుయా పారిశుద్ధ్య కార్మికుల సమస్యలపై సూపరింటెండెంట్ను కలిసి వినతి పత్రం సమర్పించి చర్చించారు. చర్చల సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ నగర ప్రధాన కార్యదర్శి ఎన్డి రవి మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి గిరిబాబు నాయకులు సుబ్రమణ్యం మహేంద్రలు చర్చల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూపరింటెండెంట్ చాలా సానుకూలంగా కార్మికుల సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారని అన్నారు. చర్చల సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జీవో నెంబర్ 549ని ఏ వన్ కాంట్రాక్టర్ అమలు చేయటం లేదని 220 మంది పనిచేయాల్సిన చోట 90 మంది దగ్గర పనిచేస్తున్నారని కార్మికులపై అదనపు భారాన్ని మోపుతున్నారని, వారందరికీ కూడా ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం రెగ్యులర్గా అమలు పరచడం లేదని ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచడానికి కావాల్సిన క్లీనింగ్ మెటీరియల్ కూడా సక్రమంగా సరఫరా చేయటం లేదని, ఈ సమస్యలన్నింటిని వెంటనే సూపరింటెండెంట్ జోక్యం చేసుకుని కార్మికుల పక్షాన కార్మికులకు న్యాయం చేయాలని యూనియన్ నాయకులు కోరారు. సానుకూలంగా స్పందించిన సూపరింటెండెంట్ జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది.నాయకులు పార్వతి, వరలక్ష్మి, రూప, సురేష్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## రాహుకేతు మండపాలను పరిశీలించిన చైర్మెన్

-అమావాస్య పూజల దృష్ట్యా ముందుజాగ్రత్తలు



శ్రీకాళహస్తి,అక్టోబర్ 13 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహుకేతుదోషి నివారణ మండపాలను శుక్రవారం ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివా సులు ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన భక్తులతో సరాసరి మాట్లాడారు.ఎవరైనా దక్షిణలు వసూలు చేస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు.సాధారణంగా మహాళయ అమావాస్య సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉంటుందని భావిస్తున్నారు. ఈ నేపధ్యంలో చైర్మెన్ ఆలయాధికారులతో సమీక్షించారు. భక్తిభావంతో వచ్చే భక్తులను ఇబ్బంది పెట్టవద్దని కోరారు. అంచనాలకు మించి వచ్చే భక్తులకు క్యూలైన్లలో మంచినీటి సరఫరా, సుదర్శనం, సత్వర దర్శనం ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ మేరకు శుక్రవారం ఆలయ ఇఒ కె.వి సాగర్బాబు ఓ ప్రకటన జారి చేస్తూ శ్రీకాళహస్తీశ్వరాలయంలో విచ్చల విడిగా సాగుతున్న దక్షిణలు, వసూళ్ళకు సంబంధించి శని,ఆదివారాల్లో మహాళయ అమావాస్యతో పాటు దసరా సెలవులతో భక్తులుతాకిడిఅధికంగా ఉంటుంది కాబట్టి కొంత వరకు అయినా కట్టడి చేయటానికి ఇఒ కె.వి సాగర్బాబు చర్యలు తీసుకున్నారు. ఈమేరకు ఓ ప్రకటన జారి చేసారు.భక్తుల నుంచి వైదిక సిబ్బంది ఆలయ ఇతర సిబ్బంది బలవంతంగా దక్షిణలు కానీ,ఇతర మొత్తాలు వసూలు చేయరాదని సిబ్బందికి ఆదేశాలుజారి చేసారు. ఈ మేరకు ఆలయ ఎఇఓలు సతీష్మాలిక్, ధనపాల్,లోకేష్రెడ్డిలకు ఆదేశాలు జారి చేసారు.

## స్విమ్స్లో బ్రెస్ట్ క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం

తిరుపతి టౌన్, అక్టోబర్ 13 ప్రభాతవార్త :



ీ స్విమ్స్లో మెడికల్ అంకాలజి విభాగం ఆధ్వర్యంలో ఓపి బ్లాక్లో బ్రెస్ట్ క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాన్ని స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా. ఆర్వి కుమార్, మెడికల్ అంకాలజీ విభాగాధిపతి డా. భార్గవి శుక్రవారం ప్రారంభించారు. స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా. ఆర్ వి కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ నెలను క్యాన్సర్ అవగాహన నెలగా గుర్తించడం జరుగుతుందని తెలిపారు. దీని లక్ష్యం బ్రెస్ట్ క్యాన్సర్ గురించి ప్రజలకు అవగాహన కల్పించడం, బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం, బ్రెస్ట్ క్యాన్సర్ బారిన పడిన రోగులకు మద్దతుగా నిలబడే వారికి మనోధైర్యం కల్పించడమని పేర్కొన్నారు. ఈ సంవత్సరం థీమ్గా ప్రపంచ ఆరోగ్య సంస్థ వారు నో వన్ ష్యుడ్ పేస్ బ్రస్ట్ క్యాన్సర్ అలోన్గా ప్రకటించారని తెలియజేసారు. అనంతరం మెడికల్ అంకాలజి విభాగాధిపతి డాక్టర్ భార్గవి మాట్లాడుతూ మహిళలు ఎక్కువగా బ్రెస్ట్ క్యాన్సర్ బారినపడి చనిపోవడం జరుగుతుందని, దీనిని మొదటి దశలో గుర్తించడం ద్వారా పూర్తిగా నయం చేసుకొనే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అంకాలజీ వైద్యులు డా. అద్వైత్,డా.రవితేజ,డా.ఆదిత్య, డా. కీర్తన, డా. మౌర్య రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ నర్సింగ్ ప్రభావతి, ఎడి, రాజశేఖర్,సోషల్ మీడియా ఇన్చార్జి ప్రణయ తేజ, మెడికల్ ఆంకాలజి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## షార్ బ్రహ్మప్రకాష్ హాలులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్

- అప్రమత్తమైన సిబ్బంది - నిమిషాల్లోనే మంటలు ఆర్పివేత

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 13 ప్రభాతవార్త :** శ్రీహరికోట అంతరిక్ష కేంద్రంలోని బ్రహ్మప్రకాష్ హాలులో శుక్రవారం మధ్యాహ్నం విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో స్వల్ప ప్రమాదం చోటుచేసుకుంది. పలు సమావేశాలు, పిల్లలచే అవగాహన కార్యక్రమాలు ఈ బ్రహ్మప్రకాష్ హాలులో జరిపే వారు. గతంలో ఇది మీడియా సెంటర్గాను చాలాకాలం కొనసాగింది. ఈ హాలు కింద షార్ గ్రంథాలయం కూడా ఉంది. అయితే శుక్రవారం అక్కడ ఎటువంటి కార్యక్రమాలు జరగని సమయంలోనే ప్రొజెక్టర్ రూములో పొగ కనిపించడంతో అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తమయ్యారు. క్షణాల్లో అక్కడికి చేరుకొని పొగలు కమ్మిన చోట మంటలను అదుపులోకి తెచ్చారు. ఇది కేవలం స్వల్ప ప్రమాదమే అని షార్ వర్గాలు వెల్లడించాయి.

## పార్టీకిసేవలందించండి

-ఎమ్మెల్యే భూమనను కలిసిన తిరుమలరెడ్డి



తిరుపతి,అక్టోబర్ 13ప్రభాతవార్త: పార్టీకి మరింతగా సేవ లందించాలని, మరింతగా ప్రజలకు చేరువకావాలని వైఎస్ ఆర్టియుసి జిల్లా నాయకుడు తిరుమలరెడ్డికి ఎమ్మెల్యే భూమన కరుణాకర్రెడ్డి సూచించారు. శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే కరుణాకర్రెడ్డిని, నగరపాలక ఉపమేయర్ భూమ నఅభినయ్రెడ్డినితిరుమలరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆత్మీయంగా దుశ్శాలువ కప్పి సత్కరించారు.

## మంచి జరగాలంటే చంద్రబాబు రావాలి

-సంక్షేమంకోసం టిడిపి గెలవాలి -బాబుతో మేములో టిడిపి నేతలు



తిరుపతి,అక్టోబర్ 13ప్రభాతవార్త: రాష్ట్రంలో అరాచకపాలన సాగుతోందని, పేదలు, మధ్యతరగతి వర్గాల ప్రజలను వైసిపి ప్రభుత్వం అన్ని రకాలుగా దోపిడీచేస్తోందని టిడిపి నాయకులు ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజలు మళ్ళీ చంద్రబాబును ముఖ్యమంత్రిగా చూడాలని కోరుకుంటున్నారన్నారు. సంక్షేమం కోసం టిడిపి గెలవాలని ,అభివృద్ధి చేసిచూపే సత్తా టిడిపికే ఉందన్నారు. బాబుతో నేను కార్యక్రమం శుక్రవారం నగరంలోని 11వ క్లస్టర్ ఇన్ఛార్జి వి.పుష్పావతియాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కెవి రమణ, జయప్రకాశ్,సూర్యకుమారి, మురళి, చారుహాసన్, భాస్కర్, రాధి, వార్డుప్రజలు పాల్గొన్నారు.

## త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలి : ఎమ్మెల్యే

గూడూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త :





గూడూరు నియోజకవర్గంలో నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటి వరకు 43 కోట్ల రూపాయిలు నిధులు మంజూరు చేసిందని ఇళ్ల నిర్మాణాలు త్వరతగతిన పూర్తి చేసుకో వాలని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వరప్రసాద్ రావు వెల్లడించారు. గూడూరు పట్టణంలోని సొసైటీలో ఉన్న ఎమ్మెల్యే వరప్రసాద్ రావు నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదవాడి సొంత ఒంటి కల నిజం చేస్తూ అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం ఇంటి స్థలాలు మంజూరు చేయడం జరిగిందని అనేక ఇల్లు ప్రభుత్వమే నిర్మించి ఇచ్చిందని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం 43 కోట్ల రూపాయిలు మంజూరు చేసిందని, ఇంకా ఇంటి నిర్మాణం చేయని వారు ఉంటే వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు. అలాగే సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోలేని వారు తెలియజేస్తే వారికి ఆర్థిక సహాయం ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏఎంసి ఛైర్మన్ యమునమ్మ, నాయకులు మీరా రెడ్డి, బొమ్మిడి శ్రీనివాసులు, యారం మంజుల, మన్యం శీనయ్య, నరసయ్య, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు క్రీడలూ అవసరమే

చౌడేపల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త



విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలూ అవసరమని జిల్లా పాఠశాల క్రీడల సంఘ కార్యదర్శి సురేష్ అన్నారు. శుక్రవారం స్థానిక ఉన్నతపాఠశాలలో అండర్-17 బాల, బాలికల జిల్లా జట్టును ఎంపిక చేసారు. క్రీడలతో శారీరక ధారుడ్యంతోపాటు మానసిక ఉల్లాసముంటుందన్నారు. కబడ్డీకి పుంగనూరు పుట్టిళ్ళనీ, రాష్ట్రస్థాయిలో సత్తాచాటి పుంగనూరు పేరును నిలబెట్టాలని పిలుపునిచ్చారు. తొలుత నీటిప్రమాదంలో మృతి చెందిన మదనపల్లి పిడి గిరి చిత్రపటానికి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. అన్నమయ్య, తిరుపతి జిల్లాల కబడ్డీ అసోషియేషన్ కార్యదర్శులు వసంత, మల్రెడ్డి, సర్పంచు శ్రీరామ్ భరత్వరుణ్, ప్రధానోపాధ్యాయుడు నాగరాజరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రామచంద్రయ్య, రాజేంద్ర, పాఠశాల కమిటీ ఛేర్మన్ అంజన్కుమార్రెడ్డి, ఉపాధ్యాయులు మురళి, దేవదానం, మూడు జిల్లాల క్రీడాకారులు, స్థానికులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేతకాదు... అబద్దాలతో అరెస్టులు చేయడం తెలుసా?

-ఇంటింటికి తెలుగుదేశంలో మాజీ మంత్రి అమర్నాథ్రెడ్డి

పెద్దపంజాణి అక్టోబర్ 13 ప్రభాతవార్త :



వైకాపా ప్రజా ప్రతినిధులకు అభివృద్ధి చేయడం చేతగాదు గాని అబద్దాలతో,అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేయించడం మాత్రం బాగాతెలుసా అని మాజీమంత్రి అమర్నాథ్రెడ్డి ప్రశ్నించారు.పెద్దపంజాణి మండలంలో గత మూడు రోజులుగా మాజీమంత్రి అమర్నాథ్ రెడ్డి ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా విస్తృతంగా పర్యటిస్తున్న విషయం విదితమే.ఈ మేరకు శుక్రవారం రాజుపల్లి, కరసనపల్లి, మాదనపల్లి పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ఆయన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం కత్తార్లపల్లిలో ఆయన ప్రసంగిస్తూ.. వైకాపా ప్రజా ప్రతినిధులు,నేతలు తనపై తప్పుడు ఆరోపనలు చేస్తున్నారని అవి పూర్తిగా అవాస్తవమన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ఆనంద్,మండల టిడిపి కార్యదర్శి చలపతి,మాజీ ఎంపిపి మురళీకృష్ణ,నాగిరెడ్డి నేతలు శ్రీరాములు,భానుప్రతాప్ రెడ్డి,మురహరి రెడ్డి,జయరాం రెడ్డి, కృష్ణారెడ్డి, సుధాకర్ రెడ్డి,ధనంజయ నాయుడు,రుద్రమూర్తి నాయుడు, సుకుమార్, ఆంటోని,వేణుగోపాల్ నాయుడు,ముబారక్,సుబ్రమణ్యం,నాగరాజు యాదవ్లతో పాటు నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్జిఎఫ్ జూడో పోటీలు ప్రారంభం

తిరుపతి (క్రీడా), అక్టోబర్ 13 ప్రభాతవార్త :



జిల్లా జూడో సంఘం జెన్ అకాడమి అధ్యక్షులు రాజేష్, ఉపాధ్యక్షులు టూటుకూరి శ్యాం సుందర్, కార్యదర్శి చీనేపల్లి కిరణ్ కుమార్, ఫిలిప్స్ ఐటి సినియర్ మెనేజర్ ఆదినారాయణ రావులు ముఖ్య అతిధులుగా, ఎస్జిఎఫ్ జిల్లా కార్యదర్శి విజయ కుమారి, ఎస్పిజెఎస్ఎం ప్రధానోపాధ్యాయులు జి. మునిశేఖర్ల సమక్షంలో కంబైండ్ చిత్తూరు జిల్లా అండర్ 14, అండర్ 17 స్కూల్ గేమ్స్ జూడో పోటీలను ఎస్పిజెఎన్ఎం హైస్కూల్ ఉదయం 8 గంటలకు ప్రారంభించారు. మదనపల్లి వాసి ఎన్ఆర్ఐ టూటుకూరి శ్యాంసుందర్ రాష్ట్ర స్థాయిలో పాల్గొను జిల్లా జట్టుకు యూనిఫాం ఇస్తాననడం ఆనందదాయకం అని రాజేష్ అన్నారు. జిల్లా జూడో జట్టు ఎంపిక పిడి చంద్రశేఖర్ రాజు, డిఎస్ఎ జూడో కోచ్ పర్యవేక్షణలో జరిపారు. ఈ పోటీలను జిల్లా నలుమూలల నుండి 360 మంది బాలబాలికలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్జిఎఫ్ చిత్తూరు సురేష్ కుమార్, ఎస్జిఎఫ్ అన్నమయ్య వసంత, పిడిలు రమణారెడ్డి, పుష్పవాణి, ప్రసన్న లక్ష్మీ, సుధా, త్రిలోక సుందరి, ధనలక్ష్మి, బాబులు పాల్గొన్నారు. క్రీడాకారులకు మధ్యాహ్నం భోజనాలు పిడి విజయ కుమార్ ఏర్పాటు చేశారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 28 నుండి 30 వరకు జెడ్పిహెచ్ఎస్ చిగిచెర్ల, సత్యసాయి జిల్లాలో జరుగు రాష్ట్ర స్థాయి జూడో పోటీలలో పాల్గొంటారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టు నుంచి బయటపడుతారు

-వైకాపా అరాచకాలను ప్రజలందరు చూస్తున్నారు. -బొజ్జలరిషితారెడ్డి

శ్రీకాళహస్తి, అక్టోబర్ 13 ప్రభాతవార్త :



త్వరలోనే తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు నుంచి త్వరలోనే ఆయన బయటకు వస్తాయన్నారు. శుక్రవారం పట్టణంలోని 2, 3 వ వార్డులో బాబుతో మేము అన్న కార్యక్రమంలో భాగంగా ఆమె పర్యటించారు. పట్టణ అధ్యక్షుడు విజయకుమార్నాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఈసందర్భంగా ఆమెకు వార్డుల్లో ని తెలుగుదేశంపార్టీ అభిమానులు, కార్యకర్తలు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. వాడవాడల్లో ఆమెకు మహిళలు మంగళహారతులిస్తూ స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆమె ఇంటింటికి వెళ్ళి కరపత్రాలను పంపిణీచేస్తూ అధికార వైకాపా పార్టీకి త్వరలోనే ప్రజలు బుద్ధిచెప్తారన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజమండ్రి సెంట్రల్జైలులో ఉన్న తమ అధినేత నారాచంద్రబాబునాయుడుకు ఏమైనా జరిగితే సిఎం జగన్రెడ్డిదే బాధ్యత అన్నారు. తాను రేణిగుంట మండలంలో పర్యటించానని సమస్యలను ఏకరువు పెట్టారన్నారు. తెలుగుదేశంపార్టీ హాయంలో తన మామగారు దివంగతనేత స్వర్గీయ బొజ్జలగోపాలకృష్ణారెడ్డి చేపట్టిన పనులు తప్ప ప్రస్తుత ప్రభుత్వం ఏమీ చేయలేదన్నారు, నిరుద్యోగులకు ఉపాధి కల్పించిన ఘనత ఒక్క తెలుగుదేశంపార్టీదే అని ఏర్పేడులో ఐఐటి, ఐసర్, తొట్టంబేడు మండలంలో కజారియా, గ్రీన్ప్యానల్, ఆక్సోరా వంటి పరిశ్రమలువస్తాయని త్వరలోనే మరో పరిశ్రమ రానుందన్నారు. తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చాక నిరుద్యోగయువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ప్రజలకోసం చంద్రబాబునాయుడు సూపర్సిక్స్ మ్యానిపేస్టో ప్రజలందరు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. శ్రీకాళహస్తిలోనే కాకుండా రాష్ట్రంలో మొత్తం శాంతిభద్రతలు గాడితప్పాని ప్రశ్నించే వారిపై పోలీసులు అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసలు మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా, లేక నియంతృత్వ పాలనలో ఉన్నామా అని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేయాలని పిలుపునిచ్చారు. అమరావతిని నాశనం చేసిన ఘతన జగన్రెడ్డిదే అని, హైదరాబాదులో హైటెక్సిటీ నిర్మాత విజన్ ఉన్న నాయకులు చంద్రబాబు ఒక్కరే అన్నారు. త్వరలోనే ఆయన బయటకు వచ్చి ప్రజా సేవలో తరిస్తారన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు విజయకుమార్నాయుడు, తిరుపతి పార్లమెంటు కోశాధికారి కంటా రమేష్, తిరుపతి పార్లమెంటు రైతు ఉపాధ్యక్షుడు ప్రకాష్నాయుడు, బిసి పట్టణ నాయకులు పోలూరు శ్రీనివాసులురెడ్డి, తిరుపతి పార్లమెంటు మహిళ అధ్యక్షురాలు చక్రాల.ఉష, మాజీ కౌన్సిలర్ శెంజిగరసుప్రజ, ఇందిరాపవార్, ప్రధాన కార్యదర్శి కాసంరమేష్, వజ్రంకిషోర్, మిన్నల్రవి, డివినారాయణ, ఖాదర్బాషా, అస్మత్, సల్లాగోవిందు, పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.